
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 03, ఆగష్టు 2024 | 16 పేజీలు




2 లో..

## 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలి : కలెక్టర్ నారాయణరెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ నుండి మండలస్థాయి అధికారులతో స్వచ్ఛదనం



2 లో..

### రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు..

# ప్రాధాన్యత

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హాలియా, ప్రభాతవార్త. అగస్టు 2 :** రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రతి సంవత్సరం 6 నుండి అరున్నర లక్షల ఎకరాల కొత్త అయకట్టు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి శుక్రవారం అయన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వకు సాగునీటిని విడుదల చేశారు. అక్కడే కృష్ణా జలాలకు సారే సమర్పించారు. లోలెవల్ కెనాల్ దగ్గర పూజలు నిర్వహించిన అనంతరం సాగర్ విజయవిహార్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 నుండి 35 లక్షల ఎకరాల కొత్త అయకట్టుకు సాగునీరు అందించాలన్నదే లక్ష్యమని తెలిపారు. దశాబ్ద కాలంలో సాగర్ ప్రాజెక్టుకు ఇంత త్వరగా సాగునీటిని విడుదల చేసింది తామేనని అన్నారు. పూర్తి సామర్థ్యంతో నీటిని వదిలిపెట్టడం జరిగిందని దారిపోడవున సాగునీటికి, అదే విధంగా తాగు నీటికి చెరువులు నింపుకునేందుకు 80వేల కోట్లు ఖర్చు చేసి నామమాత్ర అయకట్టుకు



### ఇళ్ల స్థితిగతులపై..

# సర్వే

రెండు పడక గదుల ఇళ్లపై కొనసాగుతున్న సర్వే

- ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం
- ఏళ్ల తరబడి ఇళ్ల కోసం ఎదురుచూపులు
- సర్వే నివేదికలను సిద్ధం చేస్తున్న అధికారులు

2 లో..

# ప్రజలకు ఉపయోగపడేలా కార్యాచరణ ఉండాలి



2 లో..

### -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:

క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన విషయాలను ప్రజలకు ఉపయోగపడేలా కార్యాచరణ ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. శుక్రవారం సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ సంబంధించి 24 మంది అసిస్టెంట్ సెక్షన్

## నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంకర్లు అధిగమించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

ఇతర లో...



2 లో..

## ఇచ్చిన అప్పు అడిగిన పాపానికి హత్యకు గురైన వృద్ధురాలు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త :** అప్పును ఇచ్చి తిరిగి ఇవ్వమని అడిగిన పాపానికి ఓ వృద్ధురాలు దారుణ హత్యకు గురైన ఘటన నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణపల్లెంల గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ గ్రామానికి చెందిన వృద్ధురాలు జానకమ్మకు చౌటుప్పల్‌కు చెందిన రెబ్బ సత్తయ్యతో

## రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి..)

సాగునీరిచ్చారని, కాళేశ్వరీ, పాలమూరు రంగారెడ్డి ద్వారా సైతం సాగునీరు ఇవ్వలేదని తెలిపారు. మెడిగడ్డ డ్యామ్ఉపయోగ పడుతుం దన్నారు. గత ప్రభుత్వం అనాలోచిత విధానం వల్ల పది సంవత్సరాలుగా నీటిపారుదల శాఖ అస్థవ్యస్థంగా మారిందన్నారు. లక్ష బ్యారే నాసిరకం పనులతో నాణ్యతతో నిర్వహణ సైతం లోపభూయిష్టంగా ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీంటిని పూర్తి చేస్తామని ముఖ్యంగా ఎస్ఎల్బీసీ, డిండి, బ్రాహ్మణ వెళ్లెముల, పిల్లాయిపల్లి వంటి ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని అయన తెలిపారు. నల్లగొండ మిర్యాలగూడ తదితర అన్ని నియోజకవర్గాలలో కొత్త ప్రాజెక్టులతో పాటు పాత ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అయన తెలిపారు. ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చియుద్ద ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో ఇరిగేషన్కు 22,500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో 10,828 కోట్లు అగిపోయిన ప్రాజెక్టు పనులకు, 11వేల కోట్లు ఎవస్టాబ్లిష్మెంట్ వ్యయం కింద తీసుకోవడం జరిగిందన్నారు.

– రాష్ట్ర రోడ్డు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగర్ ప్రాజెక్టు ద్వారా పూర్తి స్థాఇలో నీరు ఇస్తున్నామని తెలిపారు. ప్రణాళిక బద్దంగా అన్ని చెరువులను నీటితో నింపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచంలోనే పొడవైన ఎస్ఎల్బీసీ పూర్తికి తమ ప్రభుత్వం నిధ/లు విడుదల ఏయడం జరిగిందన్నారు. ఎస్ఎల్బీసీ పూఇర్త అయితే నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు తాగునీరు అందుతుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే పనిలో ఉన్నామని ఇవన్నీ పూర్తయితే ఉమ్మడి నల్లగొం జిల్లాలో సస్యశ్యామలవుతుందని తెలిపారు. మూడేళ్లలో అన్ని ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. అంతకు ముందు హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఎస్పీ శరత్చంద్రపవర్, ఇరిగేషన్ సీఈ నాగేశ్వర్రావు, ఇంజనీరింగ్ అధికారులతో పాటు పలువురు, ప్రజాప్రతి నిధులు, మంత్రులకు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, శాసన మండలి సభ్యులు తీన్మార్మల్లన్న, శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, బాలునాయక తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలి : కలెక్టర్ నారాయణరెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

బపచ్చదనంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత, మొక్కలు నాటడం, తాగునీరు, వివిధ సంస్థల పరిశుభ్రత, వీధి కుక్కల బెడద తగ్గించడం వంటి అంశాలను చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలలో నీటి నిల్వ కట్టడాలను నిర్మించాలని ప్రతి 1000 మంది జనాభాకు ఒక కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణం చేపట్టాలని, శ్రమదానం ద్వారా పల్లెలను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ఈ నెల 7వ తేదిన పల్లెనిద్ర చేసి 8వ తేదిన అన్ని గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని గ్రామంలో ఉన్న అన్ని రకాల ట్రాక్టర్లు ఎల్డోజర్ వంటి వాటిని ఉపయోగించుకోని పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. అలాగే గ్రామంలో నీరు నిల్వ ప్రదేశాలన్నింటిని గుర్తించి నీరు నిల్వ ఉండకుండా పూడ్చి వేయాలని దోమలు రాకుండా అరికట్టాలని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ వాడకుండా చూడాలని అన్నారు. ఎక్కడైనా తాగునీటి లీకేజీలు ఉన్నట్లయితే వెంటనే వాటిని అరికట్టాలని కుక్కల బెడద ఇటీవల ఎక్కువైనందున ప్రజలు కుక్కల బారిన పడకుండా చూడాలని అన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో అన్ని ఇండ్లకు మిషన్ భగీరథ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షకాలం కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని పాఠశాలలు, అంగన్వాడీలలో విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి కోసం అవకాశం ఉన్నచోట దాతల సహకారం తీసుకోవాలని ప్రత్యేకించి పురాతన కట్టడాలను పరిశుభ్రం చేయడం, వాటిని పరిరక్షించడం చేయాలని గ్రామాలలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కింద కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనంపై ఈ నెల 3న అన్ని గ్రామాలలో సంబంధిత సిబ్బందితో సమావేశం నిర్వహించి కార్యక్రమ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, డిఎఫ్ఓ రాజశేఖర్, ఇతర జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు హాజరయ్యారు.

## ఇళ్ల స్థితిగతులపై సర్వే

ప్రభాతవార్త, సూర్యాపేట:

గ్రామాల్లో ఎంతోమంది నిరుపేదలు పక్కా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. అర్హత ఉండి కూడా ఇల్లు పొందలేని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వము రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణము చేపట్టిన సంగతి తెలిసిందే. ఎక్కువ శాతం ఇల్లు నిర్మాణానికే పరిమితమయ్యాయి. అర్హులు రెండు పడకల ఇళ్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన రెండు పడకల గదుల ఇళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వము సర్వేకు ఆదేశించింది. దీంతో అధికారులు ఇళ్ల పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. ఎన్ని ఇల్లు నిర్మించారు. ఎంతమంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు సర్వేలు చేపట్టారు. గత మూడు రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సర్వే కొనసాగుతుంది. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో అధికారులు సర్వే చేస్తున్నారు. సమగ్ర వివరాలను ఫోటోలు ఆధారంగా సేకరిస్తున్నారు. గత ప్రభుత్వము ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 17,199 ఇల్లు మంజూరు చేయగా ఇప్పటివరకు 6,391 ఇళ్ల నిర్మాణము పూర్తయిందని అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో కేవలం 900 మందికి మాత్రమే రెండు పడకల గదుల ఇల్లు కేటాయించినట్లు అధికారులు అంటున్నారు. నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉంటున్నాయి. నిర్మించిన ఇల్లు లబ్ధిదారులకు కేటాయించకపోవడం అన్యాయమని అంటున్నారు. నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఏళ్ల అద్వాన స్థితికి చేరుతున్నాయి. గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. పంపిణీ చేయకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజాపాలన నిర్వహించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు గాను ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఇళ్ల మంజూరుకు మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. ఈ క్రమంలోనే డబుల్ బెడ్ రూమన ఇళ్లపై ఆరా తీస్తున్నారు. సర్వే చేస్తూ వాటి స్థితిగతులను పరిశీలిస్తున్నారు. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ చేసిన సంగతి తెలిసిందే. గృహలక్ష్మి పథకం కింద నల్లగొండ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు 4,42,101 మంది ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో 3,16,885 మంది దరఖాస్తు చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,06,555 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇంటి స్థలం లేనివారికి స్థలాన్ని, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలలో ఏడాదికి 42 వేల ఇళ్లను నిర్మించనున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వము డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థితిగతులపై సర్వే చేస్తున్నారు. వాటిని కూడా లబ్ధిదారులకు కేటాయించనున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్లతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని దరఖాస్తులు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఆయా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో పెద్ద ఎత్తున ఇళ్ల కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకుంటున్నారు. నాలుగైదు రోజుల్లో డబుల్ బెడ్ రూమన ఇళ్ల స్థితిగతులపై సర్వే పూర్తి చేసి ప్రభుత్వానికి అధికారులు నివేదికలను అందజేయనున్నారు. ఆ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై మార్గదర్శకాలను జారీ చేయనున్నారు. డబల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్ళను అర్హులకు అందజేసేలా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మార్గదర్శకాలను త్వరలో జారీ చేయనుంది. మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆ తర్వాత కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించనున్నారు. పక్క ఇల్లు లేని పేదలు గ్రామాల్లో ఉండకూడదని ఉద్దేశంతో ప్రభుత్వము ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది.

## మేళ్లచెరువు నుండి బదిలీలు

మేళ్లచెరువు ఆగష్ట్ 2 ప్రభాతవార్త

మేళ్లచెరువు మండలంలోని ప్రభుత్వ శాఖలలో పలువురు అధికారులు, సిబ ్బంది బదిలీలు అయ్యారు. మండల పరిషత్ సూపరిండెంట్ జోగి శ్రీనివాసరెడ్డి, హుజూ ర్నగర్ మండల పరిషత్కు, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ గరిడేపల్లి మండల పరిషత్కు, అటెండర్ దానయ్య జడ్పిహెచ్ఎస్ కొమరబండకు, జిపి మేళ్లచెరువు బ్రహ్మారెడ్డి బేతవోలు, ఎండి.జానీబేగం రేవూరు గ్రామపంచాయితీకి, రవీంద్రనాయక్ చింతలపాలెం మండలం అడ్లూరు గ్రామపంచాయితీకి, షేక్ నాగుల్ మీరా చిం తలపాలెం గ్రామపంచాయితీకు బదిలీలు అయ్యారు. ఈ సందర్భంగా బదిలీ అయిన అధికారులకు, సిబ్బందికి మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## ప్రజలకు ఉపయోగపడేలా కార్యాచరణ ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆఫీసర్లు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ను కలిశారు. గత నెల 20 నుండి శుక్రవారం వరకు ఐదు రోజులపాటు జిల్లాలోని తుర్కపల్లి మండలం ధర్మారం, రాజాపేట మండలం దూది వెంకటాపురం, యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్, మోటకొండూర్ మండలం వరటూరు, రామన్నపేట మండలం ఇస్కిళ్ల గ్రామాలలో గ్రామానికి ఐదుగురు సభ్యులు చొప్పున ఐదు రోజులపాటు క్షేత్రస్థాయిలో వారు అధ్యయనం చేయడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సంబంధించి, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీలు, గామపంచాయతీ కార్యాలయాలు, వైద్య సేవలు, పనితీరుపై అధ్యయన అనుభవాలను బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, మర్రి చెన్నారెడ్డి, మానవ వవనరుల అభివృద్ధి సంస్థ ప్రతినిధి పి.వెంకటేశ్వర్లు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డిఆర్డిఓ సురేష్, అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన అప్పు అడిగిన పాపానికి హత్యకు గురైన వృద్ధురాలు

(మొదటి పేజీ తరువాయి..)

వివాహం జరిగింది. ఆమెకు సంతానం లేకపోవడంతో ఆయన మరో వివాహం చేసుకోవడంతో ఆమె సుమారు 30 ఏళ్ల క్రితం పుట్టింటికి వచ్చి ఇక్కడే ఉంటుంది. తల్లిదండ్రులు కూడా మృతి చెందటంతో ఆమె ఒంటరిగా నివసిస్తోంది. అదే గ్రామానికి చెందిన కొలను రంగమ్మకు రూ. లక్ష అప్పుగా ఇచ్చింది. తిరిగిఇవ్వాలని పలుమార్లు అడిగింది. దీంతో అప్పు తీసుకున్న రంగమ్మ తన కుమారుడు కొలను కార్తీక్కు ఈ విషయం చెప్పింది దీంతో కార్తీక్ శుక్రవారం తెల్లవారుజామున వృద్ధురాలు జానకమ్మ ఇంటికి వెళ్లి ఆమెను గొంతును నులిమి హత్యచేశారు. తెల్లవారినా కూడా జానకమ్మ లేకపోవడంతో చుట్టు ప్రక్కల వారు వెళ్లి చూసేసరికి కార్తీక్ ఇంటి నుండి పరిగెత్తడం గమనించారు. వెంటనే లోపలికి వెళ్లి చూసేసరికి అప్పటికే జానకమ్మ మృతి చెందింది. దుండగుడు జానకమ్మను హత్యచేసి, ఆమె మెడలోని బంగారు ఆభరణాలు సైతం దోచుకెళ్లినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలాన్ని డిఎస్పీ శివరాంరెడ్డి సీఐ నాగరాజుతో కలిసి పరిశీలించారు. మృతురాలి సపత్ని కుమారుడు రెబ్బ యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు.

## సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

మేళ్లచెరువు ఆగష్ట్ 2 ప్రభాతవార్త

శ్రీదుర్గాదేవి ఆలయంలో అమ్మవారి సన్నిధిన, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆల యంలో శుక్రవారం సందర్భంగా మహాలక్ష్మిదేవి అమ్మవారి సన్నిధిన సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణభజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనా న్నరు.

## ఎస్సీ వర్గీకరణకు సుప్రీం తీర్పుపై గ్రామ గ్రామాన సంబరాలు

మేళ్లచెరువు ఆగష్ట్ 2 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎసీ ్స వర్గీకరణకు సు ప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వడంతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. వెంకటరామాపురం, వేపలమాదారం, వెల్లటూరు, కందిబండ, రేవూరు, రామాపురం గ్రామాల్లో విజయోత్స వ రా ్యలీలు నిర్వహించి స్వీట్లు పంచారు. సుప్రీంకోర్టు అనుకూల తీర్పు పట్ల ప్రతి ఒక ్కరు హర్షం వ ్యక్తం చేశారు. ఈ కార్య క్రమాల్లో వెంకటేశ్వర్లు మాదిగ, బుచ్చయ్య మాదిగ, రాములు మాదిగ, కోటయ్య మా దిగ, నాగయ్య మాదిగ, లక్ష్మణ్ మాదిగ, కిశోర్ మాదిగ, కోటేష్ మాదిగతోపాటు పెద్ద స ంఖ్యలో ఎమా ్మర్పీఎస్ కటుుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై సిపిఎం ధర్నా

*చౌటుప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మున్సిపల్ కమిటీ ఆద్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పల్లె పోరుబాటలో సేకరించిన 21 ప్రధాన సమస్యలు గుర్తించామని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. లింగారెడ్డిగూడెం స్మశాన వాటిక వద్ద సా ్ననపు గదులు లేక మహిళలు ఇబ్బందులకు గురౌతున్నారని, లింగోజిగూడెంలో సర్వీస్ రోడ్డు, స్మశాన వాటిక స్మానాలకు గుదులు, సిసి రోడ్డు సౌకర్యాలు, 15వ వార్డులో ఎస్సీ కాలనీలో రోడ్డు, స్మశాన వాటికలో స్ననపు గదులు డ్రైనేజి తదితర ప్రదాన సమస్యలు ఉన్నాయని, పట్టణంలో నాగులకుంట సుందరీకరణ, కట్ట పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇండోర్ స్టేడియం, గాంధీ పార్కు అభివృద్ధి తదితర సమస ్యలను పరిష్కరించాలన్నారు. ఈ మేరకు ముని ్సపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, మున్సిపల్ నాయకులు ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల శ్రీనివాస్, బత్తుల దాసు, గోశిక కరుణాకర్, బొడ్డు అంజిరెడ్డి, బావనపల్లి స్వామి, ఎర్ర ఊషయ్య, పర్నె ధర్మారెడ్డి, బొమ్మకంటి కృష్ణ, నెల్లికంటి నరసింహా, కలకుంట్ల శివ, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, గోశిక స్వామి, చికూరి ఈదయ్య, ముగుదాల రాములు, తూర్పునూరు మల్లేశం, దాసరి ప్రకాస్, జి.మహేష్, గుణమోని రాములు, బత్తుల రమేష్, ఎండి.పాషా, నల్ల రమేష్, ఎండి.కాసీం, యుగేందర్‌రెడ్డి, అంతటి లాఇంగమ్మ, బొమ్మ లక్షమ్మమ్మ, ఎస్‌కె.బాబు, జాజుల భిక్షపతి, డొంకల యాదగిరి, లచ్చిని కిష్టయ్య, తూర్పాటి గణేష్, కృష్ణవేణి, వాణి, నందిని, జాల మైసయ్య, మండారి నర్సింహా, బావుండ్లపల్లి భిక్షపతి తదితరులున్నారు.



# కుట్టు మిషన్లను అందజేసి దాతృత్వం చాటుకున్న ఉపాధ్యాయులు

*చౌటుప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అవసరాలను గుర్తించి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులే దాతలుగా ముందుకు రావడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన దాతలైన ఉపాధ్యాయులు మోటె సత్తయ్య, పి.రమాదేవిలు పాఠశాల అవసరాలను గుర్తించి రూ.50 వేలతో సమకూర్చిన కుట్టు మిషన్లను, ఫర్నిచర్, చైర్లును సమకూర్చగా, శుక్రవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాద్యాయులు అందించిన కుట్టు మిషన్లతో విద్యార్థినీలు కుట్టు శిక్షణ పొందాలన్నారు. అదే విధంగా పాఠశాలలో మూత్ర శాలలు, ప్రహరిగోడ నిర్మాణం కోసం తన నిధుల నుంచి రూ.5 లక్షలను ప్రకటించినట్లు ఆయన తెలిపారు. దాతృత్వం చాటిన ఉపాద్యాయులు మోటె తస్తయ్య, రమాదేవిలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.భార్గవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ వెంకటయ్య, ఆలె నాగరాజు, ఎపిపిసి చైర్మన్ ఊదరి పద్మ, మాజీ గ్రంధాలయ చైర్మన్ వీసం చంద్రారెడ్డి, డి.వెంకటేశ్వర్‌రావు, కె.నర్సింహా, కె.రమాదేవి, ఎ.వెంకటేశం , కె.సరళ, లింగయ్య, యాదయ్య, ప్రతిమ, కిరణ్, మహేశ్వరి, నీరజ, యశోద, శ్రీనివాస్, మంగ, నిర్మల, శ్రీను తదితరులున్నారు.

# హోళియా దాసరి సంఘం ఆద్వర్యంలో విజయోత్సవ వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని హోళియా దాసరులకు ఎస్సీ ఎబిసిడి వర్గీకరణలో ఎస్సీ-ఎలో చేర్యాలని హోళియా దాసరి సంఘం రాష్ట్ర అద్యక్షులు టంటం జహాంగీర్, రాష్ట్ర కోశాధికారి రేండ్ల శంకర్‌లు డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టులో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ ఎబిసిడి రిజర్వేషన్ వర్గీకరణ న్యాయబద్దమైన విషయమని ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సదంర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దాసరి కులాలనికి చెందిన తాము గత 59 ఏళ్ల నుంచి ఎస్సీ కులంలో ఒకటిగా ఉన్నామని, గ్రామాల్లో వీధి బాగోతాలు ఆడుకుంటూ జీవనం సాగించేవారమన్నారు. సినిమాలు వచ్చిన తర్వాత మా జీవితాల్లో ఆశలు అడియాశలు అయ్యాయన్నారు. ప్రస్తుతం సమాజంలో మేము వివిద రకాల చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న తరుణంలో విద్య, వ్యాపారం, రాజకీయ, ఉద్యోగ పరంగా వివిధ రకాల కారణంగా వెనుకబడి ఉన్నామన్నారు. తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార ్య క్రమంలో హోళియా దాసరి సంఘం నాయకులు టంటం రఘు, రేండ్ల సాంబ మూర్తి, బొల్లు శ్రీనివాస్, ఉమ్మనమైన శ్రీనివాస్, టంటం పెద్ద వెంకటేశం, టంటం మల్లేశం, బొల్లు రాజు, కొవ్వాకుల వెంకటేశం, రేండ్ల పెద్ద రాజు, టంటం మహేష్, కొవ్వకుల రాజు, టంటం రాజు తదితరులున్నారు.



# రెడ్డిబావి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

*చౌటుప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం పంతంగి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని రెడ్డిబావి, గుండ్లబావి గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్స వ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్రుపాల విశిష్టత, వాటిపై అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే తల్లిపాలను పట్టించాలని, ముర్రుపాలల్లోనే వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. వేడుకల్లో వైద్య సిబ్బంది వి.గంగాధర్, ఇందిర, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మీ, అంగన్‌వాడి టీచర్లు విజయరాణి, పారిజాత, ఆశాలు సంధ్య, ఆయాలు కవిత తదితరులున్నారు.



# కొండమడుగు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



**బీబీనగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త** బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామం లోని అంగన్‌వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్స వ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదంర్భంగా తల్లిపాలు, ముర్రుపాలు ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులకు ఆరు మాసాల వరకు డబ్బాపాలు వద్దు.. తల్లిపాలు ముద్దు అంటూ అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.అలివేలు, డి.విజయశ్రీ, ఆశాలు పి.సరిత, పి.లావణ్య, కె.బాలమని, అంగన్‌వాడి టీచర్లు ఎ.శోభారాణి, వి.అమీల, ఆయా గోపమ్మ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, అగస్టు 2 ప్రభాతవార్త*



కారు ఢీకొన్న ఘటనలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన ఇంద్రపల్లి సైదయ్య(42) ఈనెల 1న గ్రామంలో రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో సైదులు తీవ్ర గాయాలు కాగాచికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ అసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుని అన్న సోమయ్య ఫిర్యాదు మేరకు డ్రైవర్ వీరాంజనేయులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గుండెపోటుతో డీసీసీబీ డైరెక్టర్ అంజయ్య కుమారుడు మృతి

*నిడమనూరు, అగస్టు 02, ప్రభాతవార్త:*



గుండెపోటుతో డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య కుమారుడు శ్రీహర్ష (39) శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. అంజయ్యకు ఒక్కడే కుమారుడు కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. శ్రీహర్ష బౌతిక కాయానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీహర్షకు ఈ నెల 10వ తేదిన నిశ్చితార్థం జరగాల్సి ఉండగా గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీబీ జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డిలు నిడమనూరులోని విరిగినేని అంజయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు. వీరితో పాటు డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య, చేకూరి హనుమంతరావు, ఉన్నం చిన్న వీరయ్య, రాయపాటి పేరయ్య, చేకూరి సూర్యనారాయణ, పేలపూడి బాలకృష్ణ, ఉన్నం సత్యనారాయణ, కట్టా నర్సింహ్మారావు, కోమటి వెంకన్న, ఈశ్వర్‌ప్రసాద్, కొండా శ్రీనివాసరెడ్డి, శివ మారయ్య, బొల్లం శ్రీనివాస్‌లు అయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు.



## తాటిచెట్టుపై ఉరి వేసుకొని ఒకరి మృతి

*మునగాల ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన దేశగాని వెంకటేశం(64) గీత కార్మికుడు శనివారం రోజువారీగా తాటి చెట్టు ఎక్కుటకు పోయి తన ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడం వల్ల తాటిచెట్టుపైన ఉరివేసుకొని మృతి చెందాడు. అతని కోసం ఎంత ఎదురు చూసినా రాకపోవడంతో తోటి గీత కార్మికుడు తాటిచెట్టుపైనే ఉరి వేసుకుని వేలాడుతూన్నాడని చెప్పగా అందరూ పోయి తాడి సాయంతో కిందికి దింపుతుండగా మధ్యలో నాగార్జున అనే గీత కార్మికుడు మీద పడి కింద పడ్డారు. అతను అప్పటికే చనిపోయాడు. నాగార్జునకి గాయాలయి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. నిత్యం జీవనోపాయం గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూ ఈ పేదరిక కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వము తక్షణ సహాయం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడిన అంజిబాబు డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణకై మాదిగ జర్నలిస్టుల అలుపెరుగని పోరాటం

కోదాడ ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ జర్నలిస్టులు విశేషమైన కృషి చేశారని కోదాడ మాదిగ జర్నలిస్టులు పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాదిగ జర్నలిస్టుల కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంజీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పిడమర్తి గాంధీ, జిల్లా నాయకులు పడిశాల రఘు ముఖ్యఅతిధులుగా హాజరై, మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల నుంచి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ రిజర్వేషన్ కోసం పోరాడిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన మాదిగలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకొని వారికి నివాళులు అర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మాదిగ కుటుంబంపై ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ జర్నలిస్టులు ఎంతో కీలకపాత్ర వహించారని, త్వరలోనే కోదాడలో విజయోత్సవ మహాసభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చీమ శేఖర్, బుచ్చి రాములు, ఏపూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు

నడిగూడెం,ఆగష్టు02, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై అజయ్‌కుమార్ విద్యార్థులకు మత్తుపదార్థాలతో కలిగే అనర్థాలను వివరించారు. పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ నిర్వహించాల్సిన బాధ్యతలను తెలియజేశారు. ఎవరైనా గంజాయి త్రాగినట్లు, అమ్ముతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కోదాడ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వరనంయలో శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డీఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రభ్తువం వస్తే ప్రజలకు 6 గ్యారంటీలను హామీ ఇచ్చిందని, ప్రభుత్వం వచ్చి 7 నెలలు కావస్తున్న అందులో కొన్ని హామీలను నెరవేర్చి, నేటివరకు ముఖ్యమైన హామీలు కొన్ని నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాస పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, వాసా కరుణాకర్, లక్ష్మి, పావని, సయ్యద్ రేష్మ, సత్యక్క, సైదక్క, రజాక్, గండమల రమణ, శ్యామల సైదమ్మ, కుమారి, ఝాన్సీ, ఉబ్బపల్లి సైదులు, సయ్యద్ గనమల రమణ, సైరాబి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం

**నడిగూడెం,ఆగష్టు02, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసిందని మాజీ జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు అన్నారు. శాసనసభ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్‌ను రిలీజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట అమలు చేశారని అన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## పోషణ అభియాన్‌లో భాగంగా తల్లిపాల వారోత్సవాలు

కోదాడ ప్రభాతవార్త:



పోషణ అభియాన్‌లో భాగంగా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తమ్మరబండ పాలెం గ్రామం నందు అంగన్వాడీ మొదటి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ డి.రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లి పాలు మొట్టమొదటిగా వచ్చే ముర్రు పాలను బిడ్డకు పట్టించడం వల్ల జరిగే లాభాలు గర్భిణీలకు బాలింతలకు వివరించారు. కేవలం 6 నెలలు తల్లిపాలు మాత్రమే బిడ్డకు పట్టించడం ఆరు నెలల తరువాత అదనపు ఆహారంతో పాటు బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేంతవరకు తల్లిపాలును కొనసాగించాలి. బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి పిల్లల బరువులు తీసి తక్కువ బరువును సామ్యంగా గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అంగన్వాడీ టీచర్స్ వెంకటరమణ, లాల్ బి, జాన్ బీ, రమ, తల్లులు, ఆశలు, ఏఎన్ఎం రజియా తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

నడిగూడెం,ఆగష్టు02, ప్రభాతవార్త :



మండలంలోని సిరిపురం గ్రామంలో మూడవ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిని తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేశారు. తల్లులు, బాలింతలకు అవగాహన కల్పించారు. తల్లిపాలలో అధిక పోషక విలువలు, ఔషధ గుణాలు ఉంటాయని, శిశువులకు వ్యాధినిరోదక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు లక్ష్మి, నిర్మల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

మునగాల ప్రభాతవార్త



తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని అంగన్వాడీ టీచర్ జి.సంధ్యారాణి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా 4 అంగన్వాడీ సెంటర్ లలో గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై వివ రించారు. పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలన్నారు. పాలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా దాగి ఉంటుందన్నారు. బిడ్డకు తల్లిపాలు ఇస్తే తల్లి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రేష్మ బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## ప్రభుత్వ భూమిని కాపాడాలని ధర్నా

నడిగూడెం,ఆగష్టు02, ప్రభాతవార్త :



మండలంలోని సిరిపురం గ్రామంలో సర్వే నెంబర్ 311లో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేశారని కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు దళితులు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కబ్జా దారులపై కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమిగా ఏర్పాటు చేశారని, అయినప్పటికి కబ్జాదారులు భూమిని సాగు చేస్తున్నారని దళితులు ఆరోపించారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేసి న్యాయం చేస్తామని తహసిల్దార్ సరిత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళితులు కొత్తపల్లి రమేష్, తిరుపయ్య, నరహరి, పెదరాములు, నాగేశ్వరరావు, రమేష్, జానమ్మ, లక్ష్మీ, వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట ఫలితమే ఎస్సీల వర్గీకరణ

నడిగూడెం,ఆగష్టు02, ప్రభాతవార్త :



మూడు దశాబ్దాలు సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఎస్సీల వర్గీకరణ సాధ్యపడిందని ఎమ్మార్పీఎస్ నాయకులు దున్న శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నడిగూడెంలో సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో కేక్‌ను కట్ చేసి సంబురాలు చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ సంఘం ఎన్నో ఉద్యమాలను చేపట్టి ఆటు పోట్లను ఎదుర్కొని వర్గీకరణ సాధించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. మందకృష్ణమాదిగకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు భవిష్యత్తు తరాలకు విద్య, ఉద్యోగాలలో సమాన అవకాశాలు దక్కుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్‌కుమార్, తిరుపయ్య, రమేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు సేఫ్టీమోకుల పంపిణీ

కోదాడ ప్రభాతవార్త:



గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ్ పేరున ప్రమాదాల నివారణ కోసం తయారు చేయించిన సేఫ్టీమోకులను ఆగస్టు 5వ తేదీ నుండి ప్రతి నియోజకవర్గానికి 100 చొప్పున అందజేయనున్నట్లు కౌండినయ్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కెఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గానికి 100 మోక్షులు పంపిణీ కార్యక్రమం చాలా హర్షదాయకమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, పొన్నం ప్రభాకర్‌కి ధన్యవాదములు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కోదాడలో ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. త్వరలో అర్హులైన వారందిరీక కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ మోకులు అందజేస్తుందన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, ఆగస్టు 02, ప్రభాతవార్త:



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరబోయిన కమలమ్మ, జిట్టగోని మల్లమ్మ, లింగాల లింగమ్మలు ఇటీవల మృతి చెందారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో శుక్రవారం గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి మృతి చెందిన ఒక్కో మృతురాలి కుటుంబానికి రూ. 10వేల చొప్పున పంపించిన రూ. 30వేలు నగదును ఆ ట్రస్టు సభ్యులు, పార్టీ నాయకులు మృతుల కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు పల్లపు బుద్ధుడు, ట్రస్టు సభ్యులు, నాయకులు ఉయ్యాల నరేష్, జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, మర్రి రమేష్, మేడబోయిన శ్రీనివాస్, పందుల గోపాల్, బొంగు శంకర్, బోయ స్వామి, చెరుకు శంకర్, అనంతుల శంకరయ్య, బొడ్డు యాదయ్య, గంగనబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి చామలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపిటిసి శేఖర్ గౌడ్

రామన్నపేట, ఆగస్టు 02, ప్రభాతవార్త:



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసూటికల్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ కౌన్సిల్ (ఎన్‌ఐపిఈఆర్) సభ్యుడిగా ఎన్నికైన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసంలో డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి వెల్లంకి గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యుడు తాటిపాముల శేఖర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి చొరవతో పార్లమెంట్ పరిధిలోని యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ఫార్మా రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్సాహవంతుడైన ఎంపి చామల భవిష్యత్తులో మరిన్ని పదవులను చేపట్టి యువతకు అండగా నిలబడతారని పేర్కొన్నారు.

## వర్గీకరణ తీర్పుపై ఆనందోత్సవాలు

చిట్యాల, ఆగస్టు 02, ప్రభాతవార్త:



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో శివనేనిగూడెం ఎమ్మార్పిఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు వెలువరించిన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ తీర్పును స్వాగతిస్తూ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలను పంపిణీ చేశారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమాన్ని నడిపిస్తూ వివిధ పార్టీ మద్దతు కూడగట్టుకొని యావత్ మాదిగ జాతి ప్రజల కల నెరవేర్చినందుకు పాలభిషేకం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రుద్రవరం దశరథం, రుద్రవరం పాపయ్య, గంగాపురం లింగస్వామి, రుద్రవరం స్వామి, ఇస్తారి, నరసింహ, బిజెపి నాయకులు కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్, రుద్రవరం రవీందర్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## మూసీ ప్రాజెక్టు సమాచారం

కేతేపల్లి, ఆగస్టు2, ప్రభాతవార్త:

ఉమ్మడి నల్లగొండలో నాగార్జునసాగర్ తర్వాత రెండవ పెద్దదైన మూసీ ప్రాజెక్టు వివరాలు బుధవారం సాయంత్రం వరకు ఈ విధంగా ఉన్నాయి. మూసీ ప్రాజెక్టు వాటర్ లెవల్ 645 ఫీట్లు కాగా 642.15 ఫీట్లు నీరు నిల్వ ఉన్నది. రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 4.46 టియంసిలు కాగా ప్రస్తుతం 3.73 టియంసిల నీరు వచ్చి చేరింది. కుడి, ఎడమ కాలువల ద్వారా 515.78 క్యూసెక్కు నీరు విడుదల అవుతుండగా ఇన్‌ఫ్లో 180.22 క్యూసెక్కులుగా వున్నదని ప్రాజెక్టు ఏఈ ఉదయ్ కుమార్ తెలిపారు.

## సిఎం రేవంత్ రెడ్డి రైతులందరికీ ఇచ్చిన మాట తప్పవద్దు: కందాల ప్రమీల


కేతేపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల కేంద్రంలో తహశీల్దార్‌కి తెలంగాణ రైతు సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహిళా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల హాజరై మాట్లాడారు. రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రైతులకు రూ. 2లక్షల వరకు రుణాలు మాఫీలో రైతులకు రేషన్ కార్డులు వేరుగా ఉండాలని 7శాతం వడ్డీల పేరుతో రైతులు వేలకు వేలు అసలు వడ్డికట్టాల్సిన పరిస్థితి వచ్చింది వడ్డీ చెల్లిస్తేనే మళ్ళీరుణం మంజూరు చేస్తాం లేకుంటే లేదు అంటూ బ్యాంకు కొర్రీలు పెడుతున్నారు. వ్యవసాయ అధికారులకు బ్యాంకులకు సమన్వయం లేని కారణంగా పొంతన లేని ఋణాలతో రైతులు నిండా మునిగే స్థితి ఉంది. ప్రభుత్వం వెంటనే ఆలోచించి రైతులను ఆదుకోవాలని రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 2018 నుండి 2023 డిసెంబర్ 3వ తేది వరకు ఉన్న రుణం రూ. 2లక్షలు మొత్తం మాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కోట లింగయ్య, రాజు సుధీర్ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

కేతేపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:



నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పుష్ప వివాహ మహోత్సవ రోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో కలిసి నిండు నూరేళ్ళు చల్లగా ప్రజాసేవకు అంకితమైన ప్రజల కొరకు పార్టీ కొరకు జీవించి పనిచేయాలని పురగిరి క్షత్రియ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట మల్లికార్జున్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జటంగి వెంకట నర్సయ్య యాదవ్, డిసిసి కార్యదర్శి కోట పుల్లయ్య, మాజీ ఎంపిటిసి మట్టి సాల్మన్, జటంగి సైదులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## శాకంబరీ దేవి అలంకరణలో శ్రీశాంభవి దేవి అమ్మవారు

చిట్యాల రూరల్, ఆగస్టు 02, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో కొలువైన శ్రీశాంభవిదేవి అమ్మవారు శుక్రవారం శాకంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆషాఢ మాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు పెందోట సత్యనారాయణ, అర్చకులు శివకిరణ్‌లు శ్రీశాంభవి దేవి అమ్మవారిని వివిధ రకాల తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో శాకంబరీ దేవిగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

## తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం

ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత

నార్కట్‌పల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:



తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యమని, పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత అన్నారు. మండలంలోని బ్రాహ్మణ వెల్లంల, గాంధీనగర్ గ్రామాల్లోని అంగన్వాడీ 1,2 కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు, గర్భిణీలకు తల్లిపాలు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని, పుట్టిన గంటలో ముర్రుపాలు తాగించడం వల్ల బిపి, షుగర్, గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండుటయే కాకుండా మెదడు చురుకుగా ఉంటుందని వివరించారు. తల్లిపాలతో చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఆరునెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని అన్నారు. తల్లిపాలతో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంజయ్య, అంగన్వాడీ టీచర్లు మౌనిక, సుకన్య, శంకరమ్మ, రేణుక, ఆశాకార్యకర్తలు, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా చెర్వుగట్టు మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి, తుమ్మలగూడెం మాజీ సర్పంచి రాజు, నాయకులు గడ్డం పశుపతి, బండా సాగర్ రెడ్డిలు శుక్రవారం ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మురికి నీటిని తొలగించాలి

– దోమలను నివారించాలి

మేళ్లచెరువు ఆగస్ట్ 2 ప్రభాతవార్త

మండలంలోని కందిబండ గ్రామంలో ఆదివారం జరిగిన డ్రై డే, పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మురికి కాలువల్లో, ఇండ్లలో, పశువుల కొష్టాల్లో, ఇంటి పరిసరాల్లో మురికి నీటిని వెంటనే తొలగించాలని, దోమలను ఈగలను నివారించాలని కోరా రు. సీజనల్ వ్యాధులు, విష జ్వరాలను అరికట్టేందుకు గ్రామ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. త్రాగునీటి సరఫరా కలుషితం కాకుండా చూడాలన్నారు. శానిటేషన్, ప్లాంటేషన్, క్లోరినేషన్ కార్యక్రమాలపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామ పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ గోపి, కార్యదర్శి షేక్ రశీద్, ఉపేందర్, గోవిందు, శ్రీను, నారవరెడ్డితోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# అలుపెరగని పోరాట ఫలితం ఎస్సీవర్గీకరణ

..ఎమ్మార్పిఎస్

మర్రిగూడ,2ఆగష్టు,(ప్రభాతవార్త):

మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ కల నెరవేరడంతో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా మాదిగ నాయకులు డాక్టర్ బిఆర్ అంబేదర్ ,మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు శుక్రవారం ఎమ్మార్పిఎస్ మండల ఉపాధ్యక్షులు ముదిగొండ రమేష్ మాదిగ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ అలుపెరగని పోరాటానికి నేడు అంబేద్కర్ రాజ్యాంగం పుణ్యంతో ఎమ్మార్పిఎస్ కార్యకర్తల కృషి వల్ల ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా తిరుమలేష్ మాట్లాడుతూ ఈ సుదీర్ఘ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరులకు, పోరాట యోధులకు జాతి యావత్తు రుణపడి ఉంటుందన్నారు. వర్గీకరణకు సహ కరించిన ప్రధాని నరేంద్రమోదీకి, మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ



మర్రిగూడ మండల ఎమ్మార్పిఎస్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వద్దె వెంకటేష్ మాదిగ, జిల్లా నాయకులు పల్లె ప్రవీణ్ మాదిగ, జిల్లా నాయకులు గ్యార రమణమాదిగ, దమేర సంజీవ మాదిగ, అయితపాక హరికృష్ణ మాదిగ, దుబ్బ గణేష్మాదిగ, పోలె వెంకటేష్మాదిగ, యాచారం వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ముర్రు పాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

కొండమల్లేపల్లి, ఆగష్టు 2 (ప్రభాతవార్త):



అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లి ముర్రు పాలు పట్టించడం వలన పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని ఐసీడీపీవో సరళ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలలో ఉండే పోషకాల వలన పిల్లలకు బలం చేకూరుతుందని అన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆకు కూరలు, కూరగాయలు, పాలు, మాంసం, గుడ్లను తీసుకోవాలని అన్నారు. పిల్లలకు రెండు సంవత్సరముల తరువాత అనుబంధ పోషకాహారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ తిప్పర్తి రాధ, టీచర్లు శోభ, మాణిక్యమ్మ, జ్యోతి, సుశీల, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం


కొండమల్లేపల్లి, ఆగష్టు 2 (ప్రభాతవార్త):



కొండమల్లేపల్లి ఎస్సీ, ఎస్టీ ఉప కులాల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనేది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు 30 సంవత్సరాలు పోరాటం చేయగా వచ్చిన ఫలితం అని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా నాయకుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్గౌడ్, అందుగుల ముత్యాలు, వస్కుల బక్కులయ్య, వస్కుల కాశయ్య, చుందూరు వెంకటేశ్వర్లు, అందుగుల శ్రీను, అందుగుల లింగయ్య, నవీన్, రమేష్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు అక్రమణపై చర్యలు తీసుకోవాలిన తహసిల్దార్కు వినతి

హాలియా, (ప్రభాతవార్త). ఆగస్టు 2:



రామసముద్రం చెరువును అక్రమంగా అక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని అనుముల తహసీల్దార్ జయశ్రీకి శుక్రవారం రామసముద్రం మత్స్య పారిశ్రామిక సంఘం అనుముల వారు వినతి పత్రం అందజేశారు. చెరువుకు సంబంధించిన 10 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని అక్రమం గా తవ్వారని అలాంటి అక్రమణపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో చైర్మన్ జింకల ప్రసాద్, రిక్కల ఏడుకొండలు, గప్పల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముర్రు పాలు శిశువుకు మొదటి టీకా

హాలియా, ప్రభాతవార్త. ఆగష్టు 2:



ముర్రు పాలు శిశువుకు మొదటి టీకా అని డాక్టర్ రామకృష్ణ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామంలో గర్భిణీ, బాలింతలకు, మహిళలకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పుట్టిన అరగంటలోనే ముర్రుపాలు పట్టించడం వల్ల అది బిడ్డకు ఇచ్చే మొదటి టీకా అని, డబ్బా పాలు, తేనే, గ్లూకోజ్ వాటర్ ఇవ్వడం వల్ల ఇన్ఫెక్షన్స్ కు గురి అయ్యే అవకాశం ఉన్నదని తెలియజేశారు. మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల నిండిన తర్వాత బాలామృతంతో పాటు ఇంట్లో వండే అహార పదారా ్థలు అలవాటు చేయాలని తెలియజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో డాక్టర్ అనసూయ, ఏసీడీపీవో సువర్ణ, సూపర్వైజర్ రమాదేవి, ఏఎన్యూటీ సుజాత, మంజూల, విజయలక్ష్మి, కల్పన, నర్మద, వజ్రమ్మ, పుష్ప, హనిమి, వర్ధన, బాజీదాబేగం, గౌస్యాబేగం, ఆశా వర్కర్లు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పంతంగిలో మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

చౌటుప్పల్, ఆగష్టు 2 (ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టులో అనుకూలమైన తీర్పు వచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ పంతంగి గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. టపాకాయలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము, మాజీ ఉప సర్పంచు బోయ లింగస్వామి, నాయకులు బోయ సంజీవ, బోయ నర్సింహా, బోయ యాదయ్య, బిర్రె శంకరయ్య, కాకి జ్యోతిబాస్, బోయ వెంకట్, చేకూరి బాబు, బోయ నిరంజన్, బోయ సంపత్, ఎండి.ఖాదర్, బోయ అరవింద్, బోయ రాజు, బోయ జోసెఫ్, బోయ రాకేష్, ఎండి.అజీజ్ తదితరులున్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎస్సీ విభాగం పాలాభిషేకం

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందని భారత అత్యున్నత న్యాయస్థానం గురువారం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ వెంటనే తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కన్నా ముందే వర్గీకరణలను అమలు చేస్తామని ప్రకటించడాన్ని హర్షిస్తూ శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పీసీసీ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేషన, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ వాటర్ ప్లాంటు ప్రారంభం

వలిగొండ (ప్రభాతవార్త):

మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో దివీస్ ల్యాబోరేటరీ సౌజన్యంతో రూ.5,36,000తో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఫ్లోరిన్ బారిన పడకుండా దివిస్ ల్యాబోరేటరీ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటు ద్వారా స్వచ్ఛమైన మంచినీరు త్రాగాలని అన్నారు. ఈ సందర్భంగా దివీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాంగీర్, శంకరయ్య, నర్సింహా, దివీస్ అధికారి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన బార్ అసోసియేషన్ నిరసనలు



**చౌటుప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త** చౌటుప్పల్లో సీనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వినూత్న రీతిలో మూతికి నల్ల బట్టలను కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊదుగు శ్రీనివాస్గౌడ్ మాట్లాడుతూ జిఓ నెం.50ని రద్దు చేయాలని, సీనియర్ కోర్టు చౌటుప్పల్లో ఏర్పాటు చేయడం కోసం అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, రామన్నపేటలో ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులకు అన్ని రకాలుగా ఇబ్బందులకు గురౌతారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, కోశాధికారి పి.మహిపాల్రెడ్డి, అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, బాల్యం వెంకటాచలపతి, ఎస్కార్.భిక్షపతి, వాకిటి నర్సింహారెడ్డి, పి.భిక్షమయ్య, కానుగు వెంకటయ్య, పాల పరమేష్, రవీందర్, ఎండి.ఖయ్యూం పాషా, డి.శ్రీశైలం, అవ్వారు చైతన్య, జ్యోతి, భరత్ తదితరులున్నారు.




# గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లుల కొరకు రాష్ట్ర సచివాలయం ముందు నిరసన దీక్ష

**కేతేపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:**

తెలంగాణ గ్రామ పంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయమై తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ఎన్ని వినతులు చేసినా ప్రభుత్వం నుండి చలనం లేదని రాష్ట్ర సర్పంచుల సంఘం తెలంగాణ రాష్ట్రంలో 2019-2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్ర వ్యాప్తంగా సొంత గ్రామ పంచాయతీ పరిధిలో అప్పటి ప్రభుత్వ సూచనలు మరియు ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగిందని గ్రామపంచాయతీలలో వీధిలైట్లు నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠథామం, మన ఊరు- మనబడి, పల్లె ప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో మా వంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికీ మా యొక్క పెండింగ్ బిల్లులు అందక 12,769 గ్రామపంచాయతీ సర్పంచులు యొక్క బాధలు వెలకట్టలేనివని అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందక సిబ్బంది పడుతున్న బాధలు మరియు గ్రామాలలో అస్తవ్యస్తమౌవుతున్న పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా




మనసులు చలించిపోతున్నాయని తెలిపారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీలను అభివృదినద పరచడంలో భాగస్వామ్యులైన మా సర్పంచులు యొక్క పెండింగ్ బిల్లులు చెల్లింపులో జాప్యం వహిస్తున్న ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా ఆగస్టు 2వ తేదిన ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు గాంధేయ మార్గంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయనైనది. కావున సర్పంచు సోదర, సోదరీమణులు పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

# మాజీ సర్పంచి జంగమ్మ సేవలు మరువలేనివి




సిపిఎం కేంద్ర కమిటి సభ్యుడు చెరుపల్లి సీతారాములు

**చిట్యాల రూరల్, ఆగస్టు 02, ప్రభాతవార్త:**

గ్రామాభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం నీతి, నిజాయితీగా పోరాడిన సుంకెనపల్లి గ్రామ మాజీ సర్పంచి ఆవుల జంగమ్మ సేవలు మరువలేనివని సిపిఎం కేంద్ర కమిటి సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు, మాజీ సర్పంచి ఆవుల జంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు గ్రామంలో నిర్మించిన స్మారక స్థూపాన్ని ఆయన పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం మృతురాలి నివాసంలో ఆపార్టీ జిల్లా కమిటి సభ్యుడు జిట్ట నగేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓట్లు, సీట్లలో కమ్యూనిస్టులు వెనకబడిన ప్రజా సేవలో మాత్రం ముందు వరుసలోనే ఉన్నారని అన్నారు. అవకాశవాద రాజకీయాలకు దూరంగా కమ్యూనిస్టులు ఉన్నందున కొంత బలహీనంగా కనబడుతోంది నిజమైన రానున్న రోజుల్లో కమ్యూనిస్టు పార్టీకి ప్రజల్లో ఆదరణ లభిస్తోందని తెలిపారు. చట్ట సభల్లో కమ్యూనిస్టు అభ్యర్థులు తగినంతగా లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి రైతు కుటుంబాలకు తగిన ప్రాధాన్యత లభించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జంగమ్మ ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తల ఆమె కుటుంబ సభ్యులు శక్తివంచన లేకుండా కృషి చేయాని ఆయన కోరారు. అంతకుముందు జంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ, సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి, మెట్టు నర్సింహ్మా,నాయకులు కొసనం లింగారెడ్డి, దేశబోయిన లింగస్వామి, కత్తుల యాదయ్య, గ్రామ మాజీ సర్పంచులు కక్కిరేణి నర్సింహా, ఆవుల అయిలయ్య, కక్కిరేణి బొందయ్య, యాదయ్య, సాయికిరణ్, మృతురాలి కుమార్తె తెల్సూరి అండాలు, భర్త ఆవుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**చిట్యాల రూరల్, ఆగస్టు 02, ప్రభాతవార్త:**



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా చిట్యాల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, తాళ్లవెల్లంల గ్రామ మాజీ సర్పంచి జనగాం రవీందర్ గౌడ్, చిట్యాల కనకదుర్గమ్మ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, నాయకులు అశోక్, వెంకట్‌రెడ్డిలు శుక్రవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. పుష్పగుచ్చం అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**కేతేపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త:**

తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి మాట్లాడారు. అనంతరం తల్లులకు, గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని పుట్టిన గంటలో ముర్రుపాలు తాగించడం వల్ల బిపి, షుగర్, గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండుటయే కాకుండా మెదడు చురుకుగా ఉంటుందని అవగాహన కల్పించారు. తల్లిపాలతో చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని అన్నారు. అంగన్వాడీ టీచర్స్ నిర్మల, అండాలు, ఆశ కార్యకర్త పద్మ తల్లులు పాల్గొని ర్యాలీ నిర్వహించడం జరిగింది.



## గాదరి ముసలయ్యకు నివాళులు

**నకిరేకల్ 02 ప్రభాతవార్త**



గాదరి ముసలయ్య మృతి చెందడంతో శుక్రవారం బచ్చుపల్లి రామలింగారావు ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ గొడ్డెటి సైదులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పూల శ్రీకాంత్, పార్టీ నాయకులు బచ్చుపల్లి మునేందర్‌రావు, బొల్లెద్దు లక్ష్మయ్య, గాదరి రాఘవులు, పెరుమాళ్ల నాగయ్య, చింతల వీరయ్య, తుమ్మల పిచ్చయ్య, కొయ్యగూర రమేష్, పూల సుధాకర్, పిల్లల రవి, బొల్లెద్దు నాగరాజు తదితరులు ఉన్నారు.

## వాడపల్లి సోమయ్యకు నివాళులర్పించిన దైద రవిందర్

**నకిరేకల్ 02 ప్రభాతవార్త**



నకిరేకల్ నియోజకవర్గం కడపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి వాడపల్లి శ్రీను సోదరుడైన వాడపల్లి సోమయ్య మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవిందర్ వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి దహన సంస్కారాల కోసం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బాక యాదగిరిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు సైదులు, పుల్లయ్య, వెంకన్న, శ్రీను, బెల్లి పాపన్న, గిలకత్తుల సైదులు, పాపయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

**నకిరేకల్ 02 ప్రభాతవార్త**



నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చుపల్లి గంగాధర్‌రావు, బాలరాజు, రామవరపు వెంకటనర్సయ్య, గాదగోని కొండయ్య, రాజు, చెవుగోని శ్రీనివాస్‌గౌడ్, నరేందర్, ఒగ్గిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్లకు బందీ అయి మేధస్సు కోల్పోతున్న యువత

## - సిఐ చరమందరాజు




*నేరేడుచర్ల ఆగష్ట్ 2 ప్రభాతవార్త*

సెల్‌ఫోన్లకు బందీ అయి విద్యార్థులు, యువత మేదస్సు కోల్పోతున్నారని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని స్పందన జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్, యాంటి డ్రగ్స్, ఫోక్స్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ డ్రగ ్స నివారణ కొరకు, నష్టాలపై అవగాహనకలగజేయడం కొరకు ప్రతి కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ల వాడకంతో సైబర్ క్రైమ్ నేరాలు చేయడానికి సులువుగా మారే అవకాశం ఉందన్నారు. యువత గంజాయి వాడకంతో విచక్షణ కోల్పోయి మానవ సంబంధాలను దెబ్బతీస్తున్నాయని, గంజాయికి దూరంగా ఉండాలని కోరారు. మంచిని, చెడును తమంతట తామే సొంతంగా గ్రహించాలని, లక్షా ్యన్ని సాదించుటకు చాలా జాగ్రత్తతో నిగ్రహంతో ఉండాలని అన్నారు. ఇంటర్ విద్యార్థి దశ కీలకమని విద్యార్థులు ఈ దశలో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఫోన్లను పక్కకుపెట్టి మానసిక, శారీరక వికాసం కొరకు క్రీడాపోటీలో ్ల పాల్గొనాలని, స్నేహ సంబంధాలు మెరగవుతాయన్నారు. రక్షణ పరమైన ఇబ్బందులు ఎదురైతే 100కు డయల్ చేయాలని, సైబర్ నేరాలు ఎదురైతే 1930 డయల్ చేసి సహాయం కోరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు, కళాశాల కరసా ్పండెంట్ ప్రవీణ్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు, శ్రీనివాసచారి, లింగారెడ్డి, ప్రభాకర్, నగేష్, శ్రీను, పోలీస్ సిబ్బంది విష్ణు పాలో ్గన్నారు.

# స్వచ్ఛతనం పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్



*నల్లగొండ అర్బన్, ఆగష్టు 2, ప్రభాతవార్త :*

ఈ నెల 5 నుండి ప్రారంభం కానున్న స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణంలో పరిశుభ్రత, పచ్ఛదనం పెంప ొందించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛ దనం పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో, కమ్యూనిటీ స్థాయిలో మొక్కలు నాటడం, వ్యర్థాలను వేరు చేసి సేకరి ంచడం,ర ోహదారులను ప్రజా స్థలాలను శుభ్రం చేయడం, పాఠశాలల్లో పరిశుభ్రతపై పోటీలు నిర్వహించడం కుక్కల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పట్టణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి ఆరోగ ్యకరమైన వాతావరణం సృష్టిం చడానికి ఎంతగానో సహాయపడతాయని అన్నారు. కార్యక్రమం విజయవ ంతం కావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రోజూ చేపట్టవలసిన చర్యలను క్రమం తప్పకుండా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాటపల్లి గ్రామం వద్ద రహదారిపై విద్యార్థుల ధర్నా



*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూరు మండల పరిధిలోని కాటపల్లి గ్రామం వద్ద మోత్కూర్ రాయగిరి ప్రధాన రహదారిపై విద్యార్థులు కళాశాల సమయాలకు బస్సులు రావట్లేదని, ఒకవేళ వచ్చినా కూడా స్టేజి వద్ద ఆపడం లేదని శుక్రవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. దాదాపు 2 గంటల సేపు జరిగిన ధర్నాలో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. డిపో మేనేజర్ విద్యార్థులు, స్థానికులతో చరవాని ద్వారా మాట్లాడి హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమింప చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్తానికులు మాట్లాడుతూ.. గత 3 నెలలుగా ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు 2 బస్సులు మాత్రమే నడుస్తున్నాయని, ముఖ్యంగా విద్యార్థుల కళాశాల సమయంలో ఒక్క బస్సు కూడా అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు కళాశాలకు వెళ్ళడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే కాటపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్, డిలాక్స్ బస్సులు కూడా ఆపాలని వారు అధికారులను కోరినట్లు తెలిపారు. వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తం అని డిపో మేనేజర్ హామీ ఇచ్చాడు. కాబట్టి ధర్నాను ఆపివేశారు. సమస్య పరిష్కరించకపోతే మళ్ళీ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం అని తెలిపారు. అలాగే విద్యార్థుల కోసం యాదగిరిగుట్ట డిపో నుండి రెండు స్పెషల్ బస్సులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోపణలు ఎదురుకుంటున్న బీర్ల ఐలయ్య నిరూపించుకోవాలి

## -బీఆర్‌ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ఆరోపణలు ఎదురుకుంటున్న బీర్ల ఐలయ్య నిరూపించుకోవాలని, కొండపైన దుకాణల అనుమతి, దేవస్థాన ఉద్యోగుల బదిలీ అడ్డుకునేందుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డబ్బులు వసూలుకు పాల్పడినట్లు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారని, అవాస్తవమని ఎమ్మెల్యే స్వామివారి పాదాల వద్దకు వచ్చి ప్రమాణం చేసి నిరూపించుకోవాలని బీఆర్ఎస్ పట్టన సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పట్టణ నాయకులు ఉలికి పడుతున్నారని అన్నారు. రాబోయే స్థాణిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టణ ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధమైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం చంద్రం, సయ్యద్ బాబా, షేక్ దావూద్, గడ్డమిది రాజాలు, దండబోయిన వీరేష్, క్రాంతి, ఎండి.యాకుబ్, భక్తకన్నప్ప, తోటకూరి మల్లేష్, చిరంజీవి తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 2, ప్రభాతవార్త :*



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం చేశారు.ఈ గో పూ జా కార్యక్రమానికి సహకరించిన కూన్‌రెడ్డి మీనారెడ్డి దంపతులు, రాగవుల అశోక్‌కుమార్ సులోచన, సంతోష్‌కుమార్, ఉదయశ్రీ దంపతులకు ఆలయ కమిటి వారు ధన ్యవాదాలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుం బై మనోహరాచార్యులు, ఎరగాని గోపాలం, ఉపేందర్, సావిత్రి, సరస్వతి, స్వాతి, ఆలయ సిబ ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్‌తో అధిక లాభాలు

## - జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగయ్య

*నేరేడుచర్ల ఆగష్టు 2, ప్రభాతవార్త :*

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు సాదించవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగయ్య అన్నారు. మండల పరిధిలోని దాచారం గ్రామంలో గార్లపాటిగోవిందరెడ్డి 10 ఎకరాలలో నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమంను ప్రారంభించి సందర్భంగా మాట్లాడుతూ మారె ్కట్‌లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ ్చని తెలిపారు. ఆయిల్ పామ్ తోట నాటిన 4వ సంవత్సరం నుండి దిగుబడిప్రారంభమవుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకు, ఇతర పంటలకు రాయితీ ఇస్తుందన్నారు. ఎరువులుఅంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ.4200లు, మొదటి 4 సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును. గరిష్టంగా ఒక రైతుకు 12.50 ఎకరాల వరకు డ్రిప్ రాయితీ వర్తిస్తుందని నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి 10 టన్నుల వరకు వస్తుందని, మొదటి 4 సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యానవన అదికారిణి అనిత, మండల వ్యవసాయ అధికారి జావిద్, ఏఈవో సే ్నహగౌడ్, పతంజలి ఆయిల్ పామ్ మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ సాయికుమార్, క్షేత్ర సహాయకులు సురేష్, రైతు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు ప్రజలే సరైన బుద్ధి చెపుతారు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



బీర్ల ఐలయ్యపై అసత్య ఆరోపణలు చేసిన ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడింది నిజమైతే శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరింహస్వామి వారి పాదాల చెంతకు రావలసిందిగా యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సవాల్ విసిరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ స్వామివారికి కొబ్బరికాయ కొట్టి ప్రతిపక్ష పార్టీలు చేసిన ఆరోపణలు అసత్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరూపించారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న బీర్ల ఐలయ్యపై ఆరోపణలు చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ప్రజలే సరైన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.




# ధరణి సమస్యల పరిష్కారంకోసం అవిశ్రాంత కృషి

..రాత్రంతా పని చేసిన అధికారులు

**చందంపేట,2ఆగష్టు,ప్రభాతవార్త:**

చందంపేట మండలంలోని ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం చందంపేట తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న అధికారులతో తహసీల్దార్ శ్రీనివాసులు రాత్రంతా విధులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చందంపేట మండలంలో కొన్ని గ్రామాలలో ధరణి సమస్యలతో చాలామంది రైతులు కార్యాలయానికి వచ్చి వెళుతున్నారని అన్నారు.వారి సమస్యల పరిష్కారదిశగా కార్యాలయంలో పని చేసే అధికారులతో కలిసి ప్రత్యేకంగా పెండింగ్ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించామని అన్నారు.త్వరలోనే చందంపేట మండలంలో ధరణి పోర్టల్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించి సమస్యలు లేకుండా తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.అదేవిదంగా చందంపేట మండలంలో భూ సమస్యలే కాకుండా ఏ ఇతర సమస్య ఉన్నా తన దృష్టికి తీసువస్తే పరిష్కారం చూపేవిదంగా ప్రయత్నిస్తానని తహసీల్దార్ శ్రీనివాసులు



అన్నారు.మండలంలో ఏ రైతు ఆంధోళన చెందాల్సిన అవసరం లేదని త్వరలోనే భూసమస్యలు పరిష్కరించి సమస్యలు లేకుండా ఉండటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి నజీర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీను,రాము,ధరణి కంప్యూటర్ ఆపరేటర్ రాందాస్,కంప్యూటర్ ఆపరేటర్ అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల శిక్షణ శిబిరం

**చండూరు,2ఆగష్టు,ప్రభాతవార్త:**



వినియోగదారుల రక్షణ చట్టం అమలుపై తెలంగాణ రాష్ట్ర స్థాయి రెండు రోజుల శిక్షణ శిభిరం నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్‌లో ఈ నెల 10,11 తేదీలలో నిర్వహిస్తున్నామని జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయకమిటి అధ్యక్షులు ఏ.హిమగిరి అన్నారు.శుక్రవారం చండూరులో చలో నాగార్జున సాగర్ గోడ పత్రిక విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు,బాధ్యతలు, వినియోగదారుల కమీషన్ పనితీరు,కల్తీ ఆహార పదార్థాల నిర్మూలన,తూనికలు కొలతల మోసాలు,సైబర్ క్రైమ్ నుండి రక్షణ కల్పించుకోవడానికి ఈ శిక్షణలో చర్చించడం జరుగుతుందని తెలిపారు.వినియోగదారుల కమీషన్‌లు, కేసులు సత్వరమే పరిష్కారం కావడానికి తగు చర్యలు తీసుకోవడానికి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం,విద్యార్థి దశనుంచే వినియోగదారుల అవగాహన కల్పించడం కోసం కన్జ్యూమర్స్ క్లబ్స్ కళాశాలలో హైస్కూల్స్ తిరిగి పునరుద్దరణ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చండూరు వినియోగ దారుల సంఘం అధ్యక్షుడు తిరందాసు ఆంజనేయులు,తాదరి యాదయ్య, జూలూరు వెంకటేశం,ఇడికోజు నాగరాజు,రాపోలు జగదీశ్వర్లు,వెంకట్‌రెడ్డి, గంజి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

..ఎస్ఐ శోభన్‌బాబు

**నాంపల్లి,2ఆగష్టు,ప్రభాతవార్త:**

విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,వాటికి బానిసలై విద్య,భవిష్యతు కోల్పోయి జీవితాలను ప్రశ్నార్థకం చేసుకోవద్దని నాంపల్లి ఎస్ఐ శోభన్‌బాబు సూచించారు.శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగంవల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదకద్రవ్య రహిత జిల్లాగా మొదటి స్థానంలో ఉండాలని మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతే దేశానికి భవిష్యత్తు అని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.డ్రగ్స్ నిర్మూలనకోసం పోలీస్ యంత్రాంగం అహర్నిషలు



కృషి చేస్తుందని అన్నారు.విద్యార్థులు డ్రగ్స్,గంజాయి,గుట్కా తదితర మత్తుపదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చుదవుకొని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మాజిల్లా అధ్యక్షులు ,గాంధీజి పాఠశాల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,డైరెక్టర్ సరికొండ వెంకన్న,కర్నాటి నాగరాజు, ఉపాద్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

## శివాలయం దేవాలయ నిర్మాణానికి పది లక్షల విరాళం


**చింతపల్లి,2ఆగష్టు,ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూనతంగా నిర్మిస్తున్న శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో శివాలయం గుడి నిర్మించడానికి 10లక్షల రూపాయలను నల్ల రఘుమారెడ్డి కుటుంబ సభ్యులు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటి సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు మల్లారెడ్డిపల్లి ఆంజనేయస్వామి దేవాలయం కమిటి తరుపున గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఆలయ నిర్మాణానికి ,గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న నల్ల రఘుమారెడ్డి కుటుంబానికి గ్రామస్తుల,ఆలయ నిర్మాణ కమిటి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రఘుమారెడ్డి కుటుంబ సభ్యులకు మల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు.



## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన వెన్నమనేని

**మర్రిగూడ,2ఆగష్టు,ప్రభాతవార్త:**



రాంరెడ్డి పల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రాన్ని నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.నిధుల లేమితో అసౌకర్యాలతో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని తర్వలోనే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ,అవకతవకలు ఉన్నా ఉన్నతాధికారులు,స్థానిక అధికారులకు తెలపాలని,కాంగ్రెస్‌పాలనలో అవినీతికి తావులేదని, ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలిన ఆయన కోరారు.ఆయన వెంట లింగస్వామి, అంగన్వాడీ టీచర్లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పల్లె కవిత

**మునుగోడు,2ఆగష్టు,ప్రభాతవార్త:**



తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పల్లె కవితను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల పరమేష్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పల్లె కవిత మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేస్తూ దళితుల పక్షాన సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయపర్తి మల్లేష్,మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ సులేమాన్,కల్లెపూరం అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గౌడస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన

...కురుపాటి గణేష్

**చండూరు రూరల్,2ఆగష్టు,ప్రభాతవార్త:**

నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గౌడ స్వామిని శుక్రవారం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.



## డాన్‌బోస్కోలో మిషన్ పరివర్తనపై అవగాహన

**చండూరు,2ఆగష్టు,ప్రభాతవార్త:**




చండూరు మున్సిపాలిటీనందు గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనదిశగా మిషన్ పరివర్తన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన యువత వారియొక్క భవిష్యత్తును,ఆరోగ్యాన్ని ద్రవ్యాన్ని కోల్పోయి మాదకద్రవ్యాల మత్తులో నేరాలకు పాల్పడి జైలు జీవితం గడుపుతున్న పరిస్థితులను కళాశాల విద్యార్థులకు వివరించారు.యువకులు మతునత పదార్థాలకు దూరంగా ఉండాలని,విద్యార్థులు తమ లక్ష్యంవైపు దృష్టిని సారించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి ,అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం సమావేశానికి తరలిన ఉపాధ్యాయులు

మిర్యాలగూడ, అగస్టు 2 ప్రభాతవార్త

పధోన్నతులు కల్పించిన ఉపాధ్యాయులతో శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశానికి మిర్యాలగూడ ఉపాధ్యాయులు తరలివెళ్లారు. ఉపాధ్యాయుల బస్సు యాత్రను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర కీలమని, రాష్ట్రం ఏర్పడి 10 ఏండ్లు గడిచినప్పటికి పధోన్నతులు కల్పించకుండా బిఆర్ఎస్ మోగిసించిందన్నారు. ప్రత్యేకరాష్ట్రం ఏర్పడితే వారికి మేలు జరుగుతుందని భావించినప్పటికీ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. గత 0 ఏళ్ల పాలనలో ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం 30వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ఇచ్చి వారికి అండగానిలవడం గొప్ప



విషయమన్నారు. ఇదే స్పూర్తితో ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషిచేసే ామన్నారు.




## సీనియర్ కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

పెన్‌పహాడ్,2ఆగష్టు,ప్రభాతవార్త:



మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటనర్సు కాలికి గాయమై సూర్యాపేటలోని సాం ఖగణేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు ండగా, ఆయనను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుక కోలుకునేలా వైద్యం అందించాలని డాక్టర్లు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఎన్ఎస్‌పి కాల్వ మరమ్మతులు చేసి నీటిని విడుదల చేయాలి

మిర్యాలగూడ, అగస్టు 2 ప్రభాతవార్త



నాగార్జునసాగర్ ఎడమకాలువ మరమ్మతులు చేసిన తర్వాతనే నీళ్లు విడుదల చేయాలని బిజెపి నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి అధ్వర్యంలో మిర్యాలగూడ ఎన్ఎస్‌పి ఈఈ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. ఎన్ఎస్‌పి ఎడమకాల్వలైనింగ్ పలు చోట్ల దెబ్బతిని మట్టికట్టలు కోతకు గురైనట్లు అరోపించారు. మరమ్మతులు చేయకుండా నీటిని విడుదల చేస్తే నీటి ఉధృతికి లైనింగ్ మరింత దెబ్బతిననీటిపంపిణీలో జాప్యం ఏర్పడే అవకాశం ఉందన్నారు. తక్షణమే కాల్వ మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, సీతారాంరెడ్డి, ఎడ్ల రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షుడు హన్మంతరెడ్డి, పురుషోత్తంరెడ్డి, సరిత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పింగళికి ఘన నివాళులు

మిర్యాలగూడ, అగస్టు 2 ప్రభాతవార్త



జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలు శుక్రవారం మిర్యాలగూడ మండలం జప్తివీర్పగూడెం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతనం పింగళి చిత్రపటానికి హెచ్ఎం శిరీష పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ భారతదేశ కీర్తి ప్రతిష్టలకు ప్రతీకైన జాతీయజెండాను రూపొందించిన వ్యక్తి తెలుగు వారు కావడం గొప్ప విషయమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నడిగూడెం గ్రామంలో ఉన్నప్పుడు పింగళి వెంకయ్యజెండాను రూపొందించడం మన ప్రాంతానికి ఎంతో గర్వకరణమన్నారు. కాషాయం దీరత్వానికి అకుపచ్చపాడి పంటలకు, తెలుపు రంగులు శాంతికి చిహ్నాలు కాగాఅశోకచక్రంలోని మూడు సింహాలు శాసన, న్యాయ, కార్యనిర్వాహకశాఖలకు ప్రతి రూమన్నారు. నేటి తరం విద్యార్థులు జాతీయ జెండా ప్రాముఖ్యతను భవిష్యత్‌తరాలకు తెలియపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్, దామోర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జల్‌రాం, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో పట్టపగలు దొంగతనం

**- 36 తులాల వెండి, రూ.10వేల నగదు అపహరణ**

నేరేడుచర్ల ఆగస్ట్ 2 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణంలో పట్టపగలు గృహానికి వేసిన తాళం పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తి చోరికి పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగింది. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రామాపురం రోడ్డులో రావిరాల భ్రమరాంబ గృహానికి వేసి ఉంచిన తాళాన్ని పగలగొట్టడంతోపాటు గృహంలో ఉన్న బీరువా తెరిచి అందులో దాచి ఉ ంచిన 36 తులాల వెండి, రూ.10 వేల నగదు దోచుకువెళ్లినట్లు బాదితురాలు తెలిపింది. బాదితురాలు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల పట్టణంలో తనకు కావలసిన బిపి టాబ్లెట్లు లభించకపోవడంతో గృహానికి తాళం వేసి ఎధ్యాహ ్నం 12.30గం.లకు మిర్యాలగూడకు వెళ్లి తిరిగి సాయంత్రం 3.30కి తిరిగి వచ్చింది. ఇంటికి తిరిగి రాగా ఇంటికి వేసిన తాళంతోపాటు గృహంలో ఉన్న బీరువా పగులగొట్టి గుర్తు తెలియని దొంగ బీరువాలో దాచి ఉంచిన బంగారం, నగదు దోచుకువెళ్లినట్లు తెలిపి వాపోయింది. 100 నెంబర్‌కు కాల్ చేయగా నేరేడుచర్ల ఏఎస్ఐ సైదులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతానికి కృషి చేయాలి

త్రిపురారం,2ఆగష్టు,ప్రభాతవార్త:

ప్రభుత్వం పచ్చదనం పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినందున ఈ నెల 5నుండి 9వరకు నిర్వహించే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అందరూ కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి, మిర్యాలగూడ ఇన్చార్జ్ ఆర్‌డివో వందనపు శ్రీదేవి అన్నారు. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఉపాధిహామీ, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలోని అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ఈ నెల 5నుండి 9వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని రోజువారి షెడ్యూల్ ప్రకారం నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ రూపొం దించుకోవాలన్నారు. అందుకొరకు గ్రామస్థాయిలో పారిశుధ్యం, డ్రైడే, పచ్చదనం తదితర కమిటీలను ఏర్పాటు చేసుకొని స్థానిక సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రజా భాగస్వామ్యం అవసరమైనందున వారికి అవగాహన కల్పించేందుకు ర్యాలీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, ఇన్చార్జ్ ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి, ఎంపివో నారాబత్తోజు సుధీర్‌కుమార్, ఎపివో శ్యామల, మండలఅధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

హుజూర్‌నగర్‌రూరల్ అగస్టు 2 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలపరిదిలోని వేపలసింగారం గ్రామంలో వికాస తరంగిణి హుజూర్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులకు సంబందించి అవసరమగు వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు ముడెం గోపిరెడ్డి, చక్కెర సైదమ్మ, వీరారెడ్డి, పంచాయితీ కార్యదర్శి మంత్రిప్రగడ గిరిజాకుమారి, వికాస తరంగిణి కమిటి అధ్యక్షురాలు కొత్త కళావతి, కలకుంట్ల మాధవి, భారతమ్మ, ఆరేటి లక్ష్మి, వంకాయల పద్మావతి, ఓరుగంటి విజయ, పొట్టుముత్తుసోమలక్ష్మి, కామిశెట్టి స్వామి, ఇందిర, పెద్దారపు భవాని, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన అవసరం

**-మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత**

మిర్యాలగూడ, అగస్టు 2 ప్రభాతవార్త



చిన్నారుల్లో రోగనిరోధక శక్తిని తట్టుకునేందుకు పుట్టిన శిశువును వెంటనే ముర్రుపాలు తాగించడంతో పాటు 6 నెలల వరకు తల్లిపాలు పట్టించాలని మిర్యాలగూడఅర్బన్ సిడిపిఓ మమత అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇస్టాపురం సెక్టర్‌లోని ఈదులగూడ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించినకార్యక్రమంలో అమె మాట్లాడుతూ అరు నెలల శిశువుకు తల్లిపాలు పట్టించుడంతో పాటు అనంతరం పోషక విలువలతో కూడిన సులువుగా జీర్ణమయ్యే పౌష్టికాహారంఅందించాలన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, శిశువులు విధిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ రోగల భారి నుండి కాపాడుకోవాలన్నారు. అంత కుముందు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక అరోగ్య వైద్యాధికారి డాక్టర్ సంజయ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన లాలు నాయక్

పెన్‌పహాడ్,2ఆగష్టు,ప్రభాతవార్త:



సంవత్సరకాలంగా పెన్‌పహాడ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన మందడి మహేంద ర్‌రెడ్డి గత నెల 23న బదిలీపై యాదాద్రి భువనగిరికి వెళ్లగా ,తాత్కాలిక ఇంచార్జ్ తహసీల్దార్‌గా కొనసాగుతున్న లాలు నాయక్ శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు మండల ఇన్చార్జ్ తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఫుల్ అడిషనల్ ఇన్చార్జ్‌గా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని,వారి ఆదేశాల మేరకు రెవెన్యూ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ తనకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు,సిబ్బంది ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నారాయణ రాఘవరెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్,2ఆగష్టు,ప్రభాతవార్త:



అనారోగ్యంతో కోలుకుంటున్న నారాయణగూడెం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు నారాయణ రాఘవరెడ్డిని సూర్యాపేట ఎమ్మెల్యే , మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శుక్రవారం గ్రామంలో ఆయన స్వగృహంలో పరామర్శించారు. మనోధ్యైర్యమే అన్నింటికి చికిత్స అని,మనోధైర్యంగా ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి భిక్షం,సింగిల్‌విండో ఛైర్మన్ నాతాల జానకి రాం,మామిడి నాగయ్య ఉప సర్పంచ్ జానకి రాములు,మండల కృష్ణ,తదితరులు ఉన్నారు.

# మాజి సర్పంచుల అరెస్టు హేయమైన చర్య



మోతె,2ఆగష్టు,ప్రభాతవార్త:

గత ప్రభుత్వంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సొంత నగదుతోపాటు అప్పులు చేసి పనులు చేయించి అప్పులపాలై బిల్లులు రాక ఇబ్బంది పడుతూ ఉన్న మాజి సర్పంచ్‌లు ధర్నా కార్యక్రమం తలపెట్టి తరలి వెళుతున్న వారిని అరెస్టు చేయడం హేయమైన చర్య అని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొనుగోటి నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పాటుపడి ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని అప్పులు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, నూతన ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు అవుతున్నా ఇప్పటికీ తమ బిల్లులు రాక అప్పులు తీరక అవస్థలపాలు కావాల్సి వస్తోందని,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాజి సర్పంచులకు రావల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని కోరారు.

## కెబిఆర్ పార్కు పేరు, విగ్రహాన్ని తొలగించాలి

మోతె,2ఆగష్టు,ప్రభాతవార్త:



కెబిఆర్ పార్కు పేరును ,విగ్రహాన్ని తొలగించాలని తెలంగాణ యువజన సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశాం ు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాపరెడ్డి పేరుగా మార్చాలనే ప్రతిపాదనను ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించి విపక్షాలు సహకరిస్తే పేరు మార్చడాన్ని స్వాగతిస్తున్నామని ,అదేవిదంగా సమైక్య రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసి తెలంగాణ వనరుల దోపిడికి సహకరించి ఈ ప్రాంత ఉద్యోగాలను కొల్లగొట్టి నీళ్లనుదారి మళ్లించినసాగిస్తున్న సమైక్య దోపిడి పాలనపై ఉధ్యమించిన తెలంగాణ తొలిదశ ఉధ్యమకారుల ఉసురు తీసి ఉధ్యమాన్ని ఉక్కుపాదంమోపి అణచివేయాలని కుట్ర చేసిన నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి పేరుతో హైద్రాబాద్‌లో కెబిఆర్‌పార్కు ,కెబిఆర్ విగ్రహం ఉందని,అమరవీరుల పునాదులపై ఏర్పడిన స్వరాష్ట్రంలో సమైక్యదోపిడి పాలకుల స్మృతులు ఉండరాదని, వెంటనే తొలగించాలని తెలంగాణ యువజన సంఘం డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు.

# ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

ప్రభాతవార్త, సూర్యాపేట:



భారతదేశ ఆత్మగౌరవానికి ప్రతీక జాతీయ జెండా అని తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండా సృష్టికర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. పింగళి వెంకయ్య తెలుగు రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు దేవత కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కోడి లింగయ్య, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ కార్యదర్శి భానోత్ జానీ నాయక్, పట్టణ గౌరవ సలహాదారుడు మండాది గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

తిరుమలగిరి ప్రభాతవార్త:

సర్పంచులు పదవులో ఉన్నప్పుడు చేసిన పనులకు వచ్చే పెండింగ్ బిల్లుల కోసం సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అసెంబ్లీ ముటిడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మండలంలోని బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులను తిరుమలగిరి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు బెడిధ కరుణాకర్, ఆకుల వీరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త



సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకారం సంఘం అధికారి ఎస్. పద్మ కోరారు. మండలంలోని కీతవారిగూడెంలో ఉన్న రాయినిగూడెం సహకార సంఘం కార్యాలయాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె కార్యాలయానికి, బ్యాంకుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సంఘం పరిధిలో రైతుల వివరాలు, సాగు భూమి, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సంఘం పరిధిలోని రైతులు బ్యాంకు ద్వారా పొందిన రుణాలను సకాలంలో చెల్లించి సంగం అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం జిల్లా అధికారి పద్మను సంఘం ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సిఇవో కనకయ్య, వెంకటేశ్వర్లు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌బాబు మృతి తీరని లోటు

పెన్‌పహాడ్,2ఆగష్టు,ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌బాబు మృతి కుటుంబానికి,పార్టీకి తీరని లోటని మాజి మార్కెట్ ఛైర్మన్,టిపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు. శుక్రవారం అనారోగ్యతో మృతి చెందిన లక్ష్మణ్‌బాబు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించినవారిలో మాజి జెడ్పీటిసి పిన్నమనేని కోటేశ్వర్‌రావు,మాజి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లంకొండ శ్రీరాములు, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు మడ్డి అం జిబా బు,వ ఖత్తయ్య,పూర్ణచందర్‌రావు, తదితరులు ఉన్నారు.

### సిపిఎం నాయకుల సంతాపం

సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌బాబు మృతిపట్ల సిపిఎం నాయకులు సంతాపం తెలిపారు. మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపినవారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,జిల్లా కమిటి సభ్యులు వీరబోయిన రవి,తదితరులు ఉన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం



**ఆలేరు ప్రభాతవార్త:**
డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం యువత భవిష్యత్తుని కాపాడుకుందాం అని ఆలేరు ఎస్ఐ వెంకట శ్రీను సూచించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదామని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ మాయలో పడి యువత భవిష్యత్‌ని కోల్పోతున్నారు. తల్లి తండ్రులకి దూరం అవుతున్నారు. చదువు కోల్పోతున్నారు. డ్రగ్స్ మత్తులో నేరాలకి పాల్పడిన జీవితం పాడు చేసుకుంటున్నారు. అందుకే డ్రగ్స్ అనే మహమ్మారిని తరిమి కొట్టి మీ ఉజ్వల భవిష్యత్‌ని పదిమందికి ఉపయోగ పడేలా తీర్చిదిద్దుకోవాలని, మంచి ఆటలో నడిచి పదిమందికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల లోకేష్, కాసుల భాస్కర్, ఆలేరు టౌన్ 6వ వార్డు యూత్ అధ్యక్షులు పర్శ నరేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంగి రంజిత్, ఎన్ఎస్‌యూఐ టౌన్ నాయకులు ఊత పవన్, చరణ్, నవీన్, బాబు, దీక్షిత్త, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ వల్లే వర్గీకరణ సాధ్యం



**ఆలేరు ప్రభాతవార్త:**
ఎస్సీ, ఎస్టీ ప్రజలకు ఏబీసీడీ వర్గీకరణ అంటే ముందుగా గుర్తొచ్చే పేరు మందకృష్ణ మాదిగ అని బేడా బుడగ జంగాల నాయకులు మోతె తిరుపతి, అబ్రహం అన్నారు. మందకృష్ణ మాదిగ దేశవ్యాప్తంగా గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎన్నో ఉద్యమాలు నడిపిస్తూ నేడు సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ఏబీసీడీ వర్గీకరణపై సానుకూలంగా తీర్పును ఇవ్వడంతో శుక్రవారం పట్టణ కేంద్రంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి, అదేవిధంగా తీర్పు వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణకు మద్దతు నిలుస్తుందని హామీ ఇవ్వడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సారయ్య, కన్నెబాబు, తూర్పటి నర్సింహా, కళ్లం భాస్కర్, మోతె ఎలాస్వామి, హిటచ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో తల్లిపాల వారోత్సవాలు

**గుండాల ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ శిల్పిని హాజరై మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు మొదటి టీకాలాగా పనిచేస్తుందన్నారు. తల్లి ఆరు నెలల వరకు బిడ్డకు పాలు ఇవ్వాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, తల్లి బిడ్డకు పాలు ఇచ్చే విధంగా కుటుంబ సభ్యులు ప్రోత్సహించి బిడ్డ రోగాల బారిన పడకుండా ఉండాలంటే తల్లిపాలు శ్రేయస్కారమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతి, సూపర్ వైజర్ కరుణ, వనజ, షమీంబ, యాకూబ్ పాషా బేగం, అంగన్వాడీ టీచర్ సునీత, స్వర్ణ, ఆశాలు కలమ్మ తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల చైతన్య సదస్సును జయప్రదం చేయండి

### -గోడ పత్రికలు ఆవిష్కరణ



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య(క్యాట్ కో) దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నాగార్జునసాగర్‌లో నిర్వహించే వినియోగదారుల చైతన్య సదస్సును జయప్రదం చేయాలని క్యాట్ కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలె వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్వీ హోటల్‌లో సదస్సుకు సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పోచం సోమయ్య, జిల్లా బాధ్యులు కోడారి వెంకటేష్, నాయకులు జంపాల అంజయ్య, మాటూరి బాలేశ్వర్, కుక్కటపు చంద్రశేఖర్, వడ్డేపల్లి యాదగిరి, గూడెపు బాబు, సిద్ధుల వెంకటేష్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్‌గా పూజారి వెంకటేష్ గౌడ్

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నూతన ప్రిన్సిపల్‌గా పూజారి వెంకటేశ్వర్లు గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా నర్మేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ఆలేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా లెక్చరర్లు, విద్యార్థులు సన్మానించారు.

# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**ఆలేరు ప్రభాతవార్త:**



విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని ఎస్సీ శ్రీనాథ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో మొదటటి వార్డులో కౌన్సిలర్ చింతల ఫణ్ణి సునీత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సీఎండి ముషారఫ్ అలీ ఆదేశాల మేరకు కాలనీలో విద్యుత్ వినియోగదారుల సమస్యల సమావేశంకు హాజరై ఈ సందర్భంగా పలు సూచనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ ఏడీఈ గుగులోతు సూర్యా నాయక్, ఏఈ మిట్ట వెంకటేష్, సబ్ ఇంజనీర్, ఆలేరు పట్టణ లైన్మెన్లు, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డపుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలు త్రాగించాలి

**వలిగొండ ప్రభాతవార్త:**



బిడ్డపుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలు త్రాగించినట్లయితే అమృతంలా పనిచేసి సంజీవినిలా పని చేస్తుందని అంగన్వాడీ సూపర్‌వైజర్ గోద ధనమ్మ సూచించారు. శుక్రవారం వలిగొండ 5వ అంగన్‌వాడీ కంప9ద్రంలో నిర్వహించిన తల్లిపాల వారో త్సవాల కార్యక్రమంలో పాల్గొని వ మాట్లాడుతూ.. తల్లులకు పాలిచ్చి విధానంపై అవగాహన కల్పించాలి. నఅంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బీ.సోమేశ్వరి, బీ.వసంత, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**



స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్, న్యాయవాది కొల్పుల కమలాకర్ పుట్టినరోజు సందర్భంగా శాలువాలతో సన్మానం చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథ్, పబ్లిక్ ప్రసిక్యూటర్ వంచ దామోదర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నక్కల మల్లేష్, గోద వెంకటేష్, పాశం శ్రీధర్, వైస్ చైర్మన్ కే.జయ, జుకంటి రవీందర్, నిశాంగి విద్యాసాగర్, సీహెచ్.రజిని, డీ.హరిప్రియా, ఎం.రాజశేఖర్, మహేందర్, యాదయ్యా, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల సుధీర్ఘ పోరాట ఫలితమే ఏబిసిడి వర్గీకరణ

**మోటకొండూర్ ప్రభాతవార్త:**
30 సంవత్సరాల సుధీర్ఘ పోరాట ఫలితమే మాదిగల చిరకాల కోరిక ఏబీసీడీ వర్గీకరణ సాధనకై సుప్రీం కోర్టులో తీర్పు ఇచ్చినందుకు రాష్ట్ర అధికార ప్రతినిధి బోట్ల శంకర్, రాష్ట్ర కోఆర్డినేటర్ క్యాసగల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో భారీగా బాణాసంచా పేలుస్తూ డప్పులతో ర్యాలీ తీస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బోట్ల శ్రీనివాస్, కార్యదర్శి బైరపాక నాగరాజు, మండల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి, బోట్ల పరమేష్, నాయకులు కొల్లూరు యాదగిరి, వంగపల్లి నరసింహ, కొల్లూరు శ్రీకాంత్,, భాష తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



### - మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్, వైద్యాధికారి నాగిని

*నేరేడుచర్ల ఆగష్ట్ 2 ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైద్యాధికారి పున్న నాగిని అన్నారు. శు క్రవారం నేరేడుచర్ల పట్టణంలోని 2వ వార్డులో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజలు తమఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దగ్గ, జలుబు, జ్వరం లాంటి వ్యాధులు సంభవించినపుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని కోరారు. వర్షాకాలం నేపధ్యంలో దోమలు, ఈగలతో సీజనల్ వ్యాధులు వస్తాయని గోరు వెచ్చని నీటిని తాగాలన్నారు. వైద్య శిబిరంలో రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికిమందులను పంపిణీ చేశారు. ఐక్య పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లుర, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ రణపంగనాగయ్య, భరత్, నాగేష్, రామ్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

### - అంగన్వాడి సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి



*నేరేడుచర్ల ఆగస్టు 2 ప్రభాతవార్త*

తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని అంగన్వాడి సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల సోమారం అంగన్వాడి 3వ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. దిర్శించర్లలో జరిగిన కార్యక్రమంలో రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన వెంటనే అరగంటలోపు వీలైనంత తొందరగా ముర్రుపాలు బిడ్డలకు ఇవ్వాలని, ఇది బిడ్డకు మొదటి టీకా లాంటిదని వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుందన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 24 నెలల వరకు అదనపు ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించవచ్చని, పాలిచ్చే విధానం ఎలా ఇవ్వాలి, ఎన్నిసార్లు ఇవ్వాల్సి ఉంటుందనే విషయంపై అవగాహన కల్పించారు. పాలు లేని బాలింతలకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారం తీసున్నట్లయితే పాలు ఎక్కువగా వస్తాయని, బిడ్డకు పోతపాలు గానీ, డబ్బాపాలు గానీ ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని తెలిపారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి టీచర్లు ఎలిజబెత్, వెంకటరమణ, చంద్రకళ, సంధ్య, ఏఎన్ఎంలు జానమ్మ, సాక్షి జయమ్మ, ఎంపిహెచ్ మౌనిక, స్వరూప, ఆశాలు మాధవి, రాజశ్రీ, అంగన్వాడి హెల్పర్ రత్నకుమారి, గర్భవతి, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు యువతీ యువకులు దూరంగా ఉండాలి




*మేళ్లచెరువు ఆగస్టు 2 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం పోలీస్‌శాఖ, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతీ యువకులు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి బానిసలుగా మారి జీవితాలను పాడు చేసుకోవద్దని కోరారు. డ్రగ్స్ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు అమ్మిన వారిపై రవాణా చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భావన, ఆదినారాయణతోపాటు డివైఎఫ్ఐ నాయకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 2 ప్రభాతవార్త*

పట్టణంలోని 13వ అంగన్వాడి సెంటర్‌లో తల్లి పాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాలింతలకు, గర్భిణీలకు తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేశారు. శిశువుకు తల్లి పాలు ఎంత ముఖ్యమో వివరించారు. అంగన్వాడి సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి సెంటర్ టీచర్ తాళ్లూరి మాలతి, హెల్పర్ లలిత, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



# తల్లి పాలు వాడకం వల్లనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం

*మేళ్లచెరువు ఆగస్టు 2 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో శు క్రవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల వైద్యాధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ తల్లి పాలు వాడకం వల్లనే బిడ్డలు సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. డబ్బాపాలు, పోతపాలు ఏమాత్రం వాడకూడదన్నారు. బిడ్డలకు ఆరు నెలల వయసు వచ్చేంత వరకు పూర్తిగా తల్లి పాలనే తాపించాలని కోరారు. తల్లి పాలలో ఉండే వివిధ బలమైన, ముఖ్యమైన పోషకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఉల్లి ప్రియాంక, లక్ష్మి తోపాటు వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీల టీచర్లు, ఆయాలు, పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# బిసి కులాల గణన చేపట్టి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టాలి

*నేరేడుచర్ల ఆగస్టు 2 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం జనగణనలో కుల గణన చేపట్టి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టేలా చర్యలు తీసుకోవాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. శు క్రవారం ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో వెనుక బడిన తరగతి వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువ శాతం ఉన్నారని, జనాభాలో వారి నిష్పత్తికి తగిన ప్రయోజనాలు అందక నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలకు విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానమైన వాటా ఇవ్వాలన్నారు. కులాల వారీగా జనాభా లెక్కలు లేకపోవడం వల్ల బిసిల సంక్షేమం , వారి అభివృద్ధి కోసం ఉద్దేశించిన పథకాల అమలు సరిగా జరగలేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లతో, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేలకోట్లతో బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

*మేళ్లచెరువు ఆగస్టు 2 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శు క్రవారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవకార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, పట్టు వస్త్రాలతో, వివిధ రకాల పూలమాలలతో శివపార్వతులకు అలంకరణ, ఎదుర్కోళ్ల మహోత్సవం , మాంగల్యధారణ, తలంబ్రాలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో శాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, ఒరుగంటి నర్సింహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

### - సూపర్ వైజర్ యాదమ్మ

*తిరుమలగిరి సాగర్, అగస్టు 02, ప్రభాతవార్త:*

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని సూపర్ వైజర్ ఎన్. యాదమ్మ అన్నారు. శుక్రవారం అనుముల ప్రాజెక్టు తిరుమలగిరి (సాగర్) మండలం రాజవరం సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని, బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలు పట్టించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చున్నారు. బిడ్డకు బిడ్డకు ఎడం ఉంటుందని తల్లిపాలు



ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు అనుబంధం పెరుగుతుందన్నారు. బిడ్డ పుట్టిన అరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని సూచించారు. అరు నెలల నిండిన తరువాత అనుబంధ పోషకాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లీలావతి, నాగమణి, లలిత, తల్లులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు ఉన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంలోని బీసీ కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు త్రాగించాలని, ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, రెడు సంవత్సరాల వారకు అనుబంధ పోషక ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. వైద్యాధికారి మల్లెల వందన మాట్లాడుతూ.. తల్లిపాలను మించిన దివ్య ఔషధం మరొకటి లేదని, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలను త్రాగించాలని అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కైరునిస, మంగమ్మ, ఎంఎల్‌హెచ్‌పి శిరీష, హెల్త్ సూపర్వైజర్ స్వరూప రాణి,



ఏఎన్‌ఎం శ్రీలత, ధనమ్మ, అంగన్వాడీ టీచర్స్ శోభారాణి, అండాలు, ప్రాతమిక పాటవాల ఉపాధ్యాయులు గంగా, వెంకటేష్, ఆశ వర్కర్లు, గర్భవతులు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఓబీసీ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

9వ ఓబీసీ జాతీయ మహాసభల పోస్టర్‌ను తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అద్యక్షులు, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ యల్సోజు నరేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభులు మాట్లాడుతూ.. ఆగస్టు 7, 8 తేదీలలో నిర్వహించే జాతీయ మహాసభలను బీసీలోని అన్ని కులాలు ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివిధ డిమాండ్‌లపై మహాసభలో తీర్మానం చేయడం జరుగుతుందని, భవిష్యత్ కార్యక్రమం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి వంగరి బ్రహ్మం, జిఎంఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, తుంగతుర్తి నియోజకవర్గ పద్మశాలి సంఘం కడెం లింగయ్య, తుంగతుర్తి నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు పొన్నం వెంకన్న, బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు సోమరాజు, జై భారత్ రాష్ట్ర నాయకులు దుస్సా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



మండలంలోని కోటమర్తి గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. బీఆర్ఎస్ గ్రామ నాయకులు తోట సత్యనారాయణ తండ్రి తోట రామయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మందుల యాదగిరి కుమారుడు మందుల వంశీ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, పాశం విష్ణువర్ధన్ రావు, చి చౌగోని సత్యం గౌడ్, చిత్తలూరు నరేష్, బాబు మహాజన్, అవినాష్ నరేందర్, బయ్యన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం మోడీ, మందకృష్ణ మాదిగల చిత్రపటానికి క్షీరాభిషేకం

*మోత్కూర్,ప్రభాతవార్త:*



శుక్రవారం బీజేపీ మోత్కూర్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మోత్కూర్ పట్టణ కార్యదర్శి కందుకూరు ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీకి మాదిగలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, మరాటి అంజయ్య, చేకూరి మల్లేష్, ముత్తినేని తిరుమలేష్, మామిడాల యాకేష్, ఎడ్ల రాము, సోషల్ మీడియా కన్వీనర్ జినకల దశరథ తదితరులు పాల్గొన్నారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

*నాగారం 02 ప్రభాతవార్త*



సర్పంచ్‌లు గతంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించిన తర్వాతనే కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమైన సర్పంచ్‌లను శుక్రవారం నాగారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో సర్పంచ్‌లు వేల్పుల సాలయ్య, షేక్ నాగుల్ మీరా, పేరాల సరిత, బిల్లా పుష్పమాల తదితరులు ఉన్నారు.

## ఎంపిఓకు ఆత్మీయ వీడ్కోలు

*నాగారం 02 ప్రభాతవార్త*



నాగారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిఓగా విధులు నిర్వహించిన దారా శ్రీనివాస్ వదిలిపోయి వెళ్తుండగా శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో నూతన ఎంపిఓ మారయ్య అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో నాగారం మండలం నుండి ఉత్తమ ఎంపిడిఓ ఉత్తమ ఎంపిఓగా అవార్డులు అందుకోవడంలో క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైందని ఆయన కొనియాడారు. విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన ప్రజాప్రతినిధులకు కార్యాలయ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కూరం మణి వెంకన్న, ఏపిఓ రవికుమార్, సూపరిండెంట్ ముత్తయ్య, సిబ్బంది జానిమియా, విజయలక్ష్మి, సురేష్, పంచాయతీ కార్యదర్శులు అరుణ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థికసాయం

*నాగారం 02 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు బుర్రి సురేష్‌రెడ్డి తండ్రి బుర్రి బుచ్చిరెడ్డి ఇటివలే అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆయన కుటుంబా న్ని సందర్శించి చిత్రపటానికి పూలవ వాల వేసి . కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10,000 ఆర్థికసాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, తిరుమలగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, నాగారం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గుండగాని అంబయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, మండల యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్‌కుమార్, కూరం వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు కన్నెబోయిన మల్లేష్, వేణుగోపాల్‌రెడ్డి, దోమల వెంకన్న, శ్రవణ్‌కుమార్, కుమార్ తదితరులు ఉన్నారు.

# రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు స్తానిక సంస్తల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపిటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు శత్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు యాట పెంటయ్య, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, మాజీ మండలాధ్యక్షుడు కోకోండ లక్ష్మీనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు కందుకూరి చలమయ్య, డొంకన రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాలను దర్శించుకున్న ఆర్యవైశ్య మహిళలు

## -వడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లింపు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళలు శుక్రవారం సిద్దిపేట జిల్లాలోని పలు పుణ్యక్షేత్రాలను దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఆషాడ మాసం చివరి శుక్రవారం కావడంతో ప్రత్యేక వాహనంలో వారు ఆలయాల దర్శనం చేసుకున్నారు. మొదటగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొండపోచమ్మ, కొమురవెల్లి, కొండపాక, సిద్దిపేటలోని, కోటిలింగాలు, కోమటి చెరువు, దుబ్బాకలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు సామూహికంగా ఒడిబియ్యం సమర్పించారు.

# పాఠశాలకు జెల్ల పరమేష్ యువసేన బ్యాండు డ్రమ్స్ బహుకరణ

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బేగంపేట ఉన్నత పాఠశాలకు జెల్ల పరమేష్ యువసేన అధ్యక్షులు జెల్ల పరమేష్ గౌడ్ శుక్రవారం బ్యాండ్ డ్రమ్స్ బహుకరణ చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, జెల్ల పరమేష్ యువసేన సభ్యులు నగేష్, సూదగాని రాజు, శేఖర్, కృష్ణ, డికొండ నరేష్, కమలాకర్, ప్రసాద్, బాలస్వామి, గణేష్, భాస్కర్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.




# రాజాపేటలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ సూపర్వైజర్ రమణకుమారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా తల్లుల చేత ర్యాలీని నిర్వహించారు. అనంతరం పిహెచ్సిలో డెలివరీ అయిన బాలింతకి బ్రెస్ట్ ఫీడింగ్ గురించి గంటలోపు తల్లిపాలు బవిడ్డకి పట్టించాలని, బిడ్డకి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రాజాపేట సెక్టార్ పరిధిలోని రేణిగుంట అంగన్వాడీ కేంద్రంలో కూడా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ శ్రవణ్ కుమార్, సూపర్వైజర్ విజయలక్ష్మి, ఆశలు, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

# వరిలో మోగి పురుగు లింగకర్షక బుట్టలపై అవగాహన కార్యక్రమం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవసాయ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం భారతీయ వరి పరిశోధన సంస్థ నేరుగా విత్తే పద్ధతిలో వరి సాగు చేసి అభ్యుదయ రైతులకు మొగి పురుగుపై అవగాహన కల్పించారు. మొగి పురుగు పర్యవేక్షణ, నియంత్రణ కొరకు నెమ్మదిగా విడుదల చేసి ఎర కల్గిన లింగకర్షక బుట్టలను రైతుల పొలాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారతీయ వరి పరిశోధన సంస్థ కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ పద్మావతి రైతులకు సూచనలు చేశారు. ఖరీఫ్‌లో మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నదని, ఈ పురుగు వలన పంట దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని నూతన పరిజ్ఞానంతో లింగకర్శక బుట్టలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇవి పంట కాలం మొత్తం పురుగుల ఉధృతి తెలుసుకోవడం కోసం, నివారణ కోసం వాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజర్ రత్నాకర్, మండల వ్యవసాయాధికారి మాధవి, విస్తరణ అధికారి అంజయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎస్సీ విభాగం పాలాభిషేకం


**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**



ఎస్సీ రిజర్వేషన్‌లను ఏబీసీడీలుగా వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందని భారత అత్యున్నత న్యాయస్థానం గురువారం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ వెంటనే తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కన్నా ముందే వర్గీకరణలను అమలు చేస్తామని ప్రకటించడాన్ని హర్షిస్తూ శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పీసీసీ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేషన, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్ గోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ వాటర్ ప్లాంటు ప్రారంభం

**వలిగొండ ప్రభాతవార్త:**



మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో దివీస్ ల్యాబొరేటర్స్ సౌజన్యంతో రూ.5,36,000తో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఫ్లోరిన్ బారిన పడకుండా దివిస్ ల్యాబొరేటర్స్ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటు ద్వారా స్వచ్ఛమైన మంచినీరు త్రాగాలని అన్నారు. ఈ సందర్భంగా దివీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాంగీర్, శంకరయ్య, నర్సింహా, దివీస్ అధికారి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని రెండు అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ రాణి తల్లిపాలు, ముర్రిపాలు ప్రాముఖ్యతను గురించి తల్లులకకు వివరించారు. పిట్టలు పుట్టిన గంటలోపు ముర్రుపాలను తాగించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలను పిల్లలకు త్రాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, పంచాయతీ కార్యదర్శి శైలజ, అంగన్వాడీ టీచర్లు పుట్ట సునీత, తోట భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు వరమ్మ, వరలక్ష్మీ, పిల్లల తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగష్టు 2 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు,



పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంకర్లు అధిగమించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:



రైతులకు మెరుగైన సేవలందించడంతోపాటు ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల మేరకు రైతులకు విరివిరిగా పంట రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశం మందిరంలో జరిగిన బ్యాంక్ కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి 5279 కోట్ల 34 లక్షలతో జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాధాన్యత రంగానికి అత్యధికంగా 4513 కోట్ల 9 లక్షలు, ప్రాధాన్యేతర రంగానికి 766 కోట్ల 25 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రాధాన్యత రంగంగానికి సంబంధించిన వాటిలో వ్యవసాయ రంగానికి 3636కోట్ల 27 లక్షలు, సూక్ష్మ, చిన్న మధ్య తరహా వ్యాపార రంగాలకు 762 కోట్ల 29 లక్షలు, విద్యారంగానికి 17 కోట్ల 55 లక్షలు, గృహ రుణాల కింద 70 కోట్ల 20 లక్షలు, సామాజిక మౌళిక సదుపాయాల కోసం 11 కోట్ల 76 లక్షలు, పునరుత్పాదక శక్తి కింద 15 కోట్ల 2 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ మేనేజర్ శివరామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్, ఆర్బిఐ ఏజీఎం గోమతి, నాబార్డ్ డీడీఎం సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, అధికారులు, వివిధ బ్యాంకర్ల ప్రతినిధులు పాల్గొన్నారు

## రాజాపేటలో మాస శివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకం

రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రమైన రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శుక్రవారం పరమశివుడికి రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర ఆశాడ బ! త్రయోదశి మాసశివరాత్రి సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం భజన మందిరంలో సాయంత్రం 6 గంటలకు రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, ఫలం సాభిషేకములు, విశేష అభిషేకములు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిర్వహించారు. దంపతులు పూజల్లో పాల్గొన్నారు. భక్త మహా శయులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి అభిషేకములో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదములు తీసుకొని భోళాశంకరుని కృపకు పాత్రులయ్యారు. పూజ నిర్వహణ ప్రసాదం దాత మంచాల భద్రయ్య కవిత దంపతులు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో అభిషేక పూజలో పాల్గొన్నారు.



సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసి ఆలయ అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తున్నాం

హుజూర్‌నగర్‌టౌన్ 2 ప్రభాతవార్త

ఎస్సీలోని అన్ని ఉప కులాలకు న్యాయం జరగాలని మాదిగలు చేస్తున్న మూడు దశాబ్దాల శాంతియుత పోరాటానికి సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా ఇవ్వడం అభినందనీయమని తీర్పును స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆరోన్, మంద భిక్షంలు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్ నందు నియోజకవర్గం పరిధిలోని 7 మండలాల ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సుప్రీం తీర్పుతో ఎస్సీలోని ఉప కులాలకు సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. మాదిగలకు విద్య, ఉపాధి అవకాశాలలో అన్యాయంను ఎదిరించడానికి ఏబిసిడివర్గీకరణకు ఎమ్మార్పీఎస్ ఉద్యమంతో 30ఏళ్ల పోరాటానికి విజయం లభించిందన్నారు. నియోజకవర్గ ఇంఛార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాట్లాడుతూ సుప్రీం తీర్పునుస్వాగతిస్తూ ఈ నెల 5వ తేదిన అన్ని మండలాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్‌లో బైక్‌లతో భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించడంతోపాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం కా ర్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, ప్రతి గ్రామం నుండి మా దిగ సోదరులందరు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రయ్య, రాకేష్, విశాఖ, సందీప్, శ్రీకాంత్, విజయ్, ప్రశా ంత్, మట్టపల్లి, నాగరాజు, అశోక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## యువత డ్రగ్స్ మహమ్మారిని వీడాలి

వలిగొండ ప్రభాతవార్త:



యువత డ్రగ్స్‌కు, గంజాయికి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్‌లు యువతకి పిలుపునిచ్చారు. శుక్రవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు మన ఆరోగ్యమే ముద్దు అనే పోస్టర్‌ను స్థానిక ఎస్ఐ మహేందర్ లాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.సలీం, గణేష్, పోతీస్ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కులు, సమస్యల సాధనకై కృషి: ప్రెస్ సొసైటీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



జర్నలిస్టుల హక్కులు, సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని యాదాద్రి భువనగిరి ప్రెస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గంధమల్ల రాజు, ఉపాధ్యక్షులు గడ్డమీది చంద్రం అన్నారు. యాదాద్రి భువనగిరి ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో కేక్ కట్ చేసి జర్నలిస్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు ఐక్యంగా ఉండి ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. సొసైటీ తరపున ఆపదలో ఉన్నా జర్నలిస్టులకు సహాయ సహకారాలు అందజేశామని, భవిష్యత్‌లో అండగా ఉంటామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గడసందుల నాగరాజు, కోశాధికారి అరె కుమార్, కమిటీ సభ్యులు బాబు, కుర్మెళ్ల మల్లేశం, ఉదయ్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, కిషన్, మహేష్, బాలకృష్ణ, చరణ్, బలరాం రెడ్డి, ఫణిదర్, సురేష్, రహమాన్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

వలిగొండ ప్రభాతవార్త:



సీపీఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ ఎస్‌కె.హమీద్ పాష అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్, మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, లెక్చరర్లు స్వప్న, విజయ్, మురళి, సురేష్, సైదాస్, గోపి, మృదుల, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.